




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :230 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 24 - ఫిబ్రవరి - 2026


## తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట





ఏకసభ్య కమిషన్ ఏర్పాటును సవాలు చేసిన సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కొట్టివేత

కమిటీ విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం

సిట్, కమిటీ దర్యాప్తులు వేర్వేరని, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపవని వెల్లడి

అమరావతి : రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్ కమిటీ నివేదికకు మార్గం సుగమం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన వివాదంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ విచారణను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కమిషన్ నియామకాన్ని సవాలు చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. మిగతా..2లో

## తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న ఎన్నికల నగారా

ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తుది ఓటర్ల జాబితాను విడుదల చేసిన ఎన్నికల సంఘం

పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికం

ఢిల్లీ : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) అనంతరం ఈరోజు తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి అర్చనా పట్నాయక్ విడుదల చేశారు. తాజా జాబితా ప్రకారం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5.67 కోట్లుగా నమోదైంది. మిగతా..2లో

## తెలంగాణ క్యాబినెట్ భేటీ.. జనగణనపై కీలక చర్చ



2

- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం అయింది.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చిస్తున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం అయింది.

మిగతా..2లో

## అనాథలకు ఉపాధి కల్పన..

# తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

- అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.
- ఇందులో భాగంగా తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి..



వివరాలు 2లో..


హైదరాబాద్, ఫిబ్రవరి 23 : అనాథ పిల్లల ఉద్యోగ కల్పనపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా జీఎంఆర్ ఎయిర్‌పోర్టు అథారిటీ, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీతో (ఫిక్కీ) తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ ఒప్పందాలు కుదుర్చుకుంది. తెలంగాణ సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో కీలక ఒప్పందాలు జరిగాయి. ప్రభుత్వ సంరక్షణలో ఉన్న అనాథ యువతకు విమానయాన రంగంలో నైపుణ్య శిక్షణ కల్పన దిశలో ఒప్పందాలు జరిగాయి. ఎయిర్‌పోర్టు ఆపరేషన్, కార్గో, గ్రౌండ్ హ్యాడ్లింగ్ వంటి కోర్సుల్లో దశల వారీగా శిక్షణ ఇవ్వనున్నాయి. ఈ శిక్షణ ద్వారా అనాథ యువతకు ప్రైవేట్, అంతర్జాతీయ స్థాయి విమానయాన సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని 2026 మార్చి నుంచి శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో అకాడమీలో ప్రారంభించనున్నారు. ప్రభుత్వ సంరక్షణలో, శక్తి సదన్‌లో ఉంటున్న అనాథ యువతకు ఉద్యోగ అవకాశాల లక్షంగా శిక్షణ ఇవ్వనున్నారు.

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

- ★ కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
- ★ తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
- ★ ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన



## తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా



2

- ఇటీవల రన్‌వే దాటిన తేజస్ జెట్, పైలట్ సురక్షితం
- ముందు జాగ్రత్తగా 30 సింగిల్ సీట్ విమానాలు తాత్కాలికంగా నిలిపివేత- ఇప్పటివరకు మూడు ప్రమాదాలు
- డెలివరీల ఆలస్యం మధ్య హెచ్ఏఎల్‌పై ఒత్తిడి

## భారత్ ట్యాక్సీ'తో కనీస ఆదాయం'

## క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పిన అమిత్ షా

- ❖ ప్రతి కిలోమీటర్‌కు కనీస బేస్ రేట్ నిర్ణయం
- ❖ లాభాల్లో 80% డ్రైవర్లకే కమిషన్ లేకుండా సేవలు
- ❖ మహిళల కోసం సారథి దీదీ ప్రత్యేక ఫీచర్
- ❖ మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరణ లక్ష్యం

ఢిల్లీ : యాప్ ఆధారిత క్యాబ్ సేవల్లో డ్రైవర్లు తక్కువ ఆదాయం, ఎక్కువ కమిషన్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార క్యాబ్ సర్వీస్ భారత్ ట్యాక్సీ వారికి భరోసా కల్పించనుంది. డ్రైవర్లకు




2 లో

కనీస ఆదాయం ఉండేలా ప్రతి కిలోమీటర్‌కు బేస్ రేట్ ఖరారు చేస్తామని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

**దానికి మించిన లాభం మళ్లీ మీకే రావాలి: షా**

దిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్ ప్రాంతాలకు చెందిన క్యాబ్, ఆటో డ్రైవర్లతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రైవేట్ యాప్ కంపెనీలు తమ లాభాల కోసం డ్రైవర్ల కనీస రేటును నిర్ణయించకుండా ఉంచాయని విమర్శించారు. "మీరు ఎంత పని చేసినా కనీసంగా సంపాదించే రేటు ఉండాలి. దాని మించిన లాభం మళ్లీ మీకే రావాలి" అని చెప్పారు. మిగతా..2లో

## బంగాల్‌లో అధికార మార్పు

# తీసుకురావాలి

### ఆ రాష్ట్రప్రజలకు మోదీ లేఖ

- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు

ఢిల్లీ : మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు.



2 లో

బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు. "మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

## ఏపీ అసెంబ్లీలో జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం



2

- ఖైదీలకు క్షమాభిక్షపై హోంమంత్రి కీలక ప్రకటన!
- జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లు'ను ఏకగ్రీవంగా ఆమోదించిన ఏపీ అసెంబ్లీ
- జైళ్లను సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న అనిత
- ఖైదీలకు క్షమాభిక్ష కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని వ్యాఖ్య

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జైళ్లలో మగ్గుతున్న ఖైదీల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా

## హైదరాబాద్ మెట్రో రైలుపై

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

- హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం
- ఎల్ అండ్ టీతో సూత్రప్రాయంగా గత ఏడాది ఒప్పందం
- రూ.13 వేల కోట్ల రుణాలను బదలాయించుకోనున్న ప్రభుత్వం



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం ఈరోజు నిర్ణయించింది. మెట్రో రైలు స్వాధీనంపై ఇదివరకే ప్రభుత్వం ప్రకటన చేసింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావులతో ఈ ఉపసంఘాన్ని నియమించింది. గత సంవత్సరం సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో ఎల్ అండ్ టీకి రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా చెల్లించాలని, రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోవాలని అవగాహనకు వచ్చాయి. నాటి నుంచి స్వాధీన ప్రక్రియ ప్రారంభమైంది.

## ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా

## జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్

- భారత్ టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు వెళితే ఆ మ్యాచ్ తప్పక చూస్తానన్న లోకేశ్
- అవసరమైతే జగన్‌కు కూడా టికెట్ కొనిస్తానని సెటైర్
- వైసీపీ హయాంలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు రూ.1000 కోట్ల లబ్ధి అని ఆరోపణ
- హెరిటేజ్‌కు ప్రభుత్వ లబ్ధి చేకూరలేదని స్పష్టీకరణ
- బడ్జెట్‌పై చర్చ కోరేవాళ్లు సభను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్న



అమరావతి : టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే, ఆ మ్యాచ్ చూసేందుకు తాను తప్పనిసరిగా వెళ్తానని

## మొదటి పేజీ తరువాయి

### ఆ మ్యాచ్ కూడా స్టేడియంకు వెళ్లి చూస్తా: జగన్‌కు నారా లోకేశ్ కౌంటర్

మంత్రి నారా లోకేశ్ అన్నారు. అవసరమైతే పులివెందుల ఎమ్మెల్యే (జగన్)కి కూడా తన డబ్బులతో టికెట్ కొనిస్తానని ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. గతంలో తాను శ్రీలంకలో క్రికెట్ మ్యాచ్ వీక్షించడంపై జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ తనదైన శైలిలో గట్టి కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ లాబీల్లో సోమవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "క్రికెట్ మ్యాచ్ చూడటానికి స్టేడియంకు వెళ్లాలా అని జగన్ అంటున్నారు. టీమిండియా ఫైనల్‌కు వెళితే కచ్చితంగా వెళ్తాను. ఆయనకూ (జగన్‌కు) ఓ టికెట్ తీసుకుంటా" అని లోకేశ్ అన్నారు. తాను గతంలో సొంత డబ్బులతోనే మ్యాచ్ చూశానని మరోసారి స్పష్టం చేశారు. ఇదే సమయంలో వైసీపీ ప్రభుత్వంపై, జగన్‌పై లోకేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్‌కు చెందిన సాక్షి మీడియా, భారతి సిమెంట్స్ సంస్థలకు రూ.1000 కోట్ల మేర అడ్డగోలుగా లబ్ధి చేకూర్చారని లోకేశ్ ఆరోపించారు. అయితే, తమ కుటుంబ సంస్థ అయిన హెరిటేజ్‌కు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా ప్రయోజనం కలగలేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ నెయ్యిపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ.. కిలో నెయ్యి మార్కెట్‌లో రూ.1,000కి పైగా ఉంటే, రూ.360కి ఎక్కడైనా దొరికితే అది కల్తీదేనని అన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే హెరిటేజ్‌పై సెబీకి ఫిర్యాదు చేశారని మండిపడ్డారు. బడ్జెట్‌పై చర్చ జరగాలని వైసీపీ సభ్యులు డిమాండ్ చేయడం హాస్యాస్పదంగా ఉందని లోకేశ్ విమర్శించారు. నిజంగా చర్చపై చిత్తశుద్ధి ఉంటే, నాలుగు రోజుల పాటు సభా కార్యక్రమాలను ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.

### తిరుమల లడ్డూ వివాదం..
### ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట

తిరుమల నెయ్యి వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ దర్యాప్తు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా మరో కమిటీని ఎలా ఏర్పాటు చేస్తుందని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐని ప్రతివాదులుగా చేర్చారు. స్వామి వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. ఒక దర్యాప్తు సంస్థ విచారణ మరో కమిటీపై ప్రభావం చూపదని స్పష్టం చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ పరిపాలనాపరమైన లోపాలను గుర్తించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందని మేము భావించడం లేదు. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీ తమ తమ విధులను నిర్వర్తించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ రెండు విచారణలు వేర్వేరని, ఒకదాని పరిధిలోకి మరొకటి రాదని (ఓవర్‌లాపింగ్ కాదని) తేల్చి చెప్పింది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి కొనుగోలు టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు జరిగాయని సీబీఐ సిట్ తన నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించింది. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా ఎవరిపై, ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. తాజాగా సుప్రీంకోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దినేశ్‌కుమార్ కమిటీ తన విచారణను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

### అనాథలకు ఉపాధి కల్పన..
### తెలంగాణ ప్రభుత్వం కీలక ఒప్పందాలు

పాలిటెక్నిక్ చదువుతున్న అనాథ అమ్మాయిలకు ఫిక్కి నిర్వాహకులు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నారు. చదువుకునే కాలంలోనే ఇండస్ట్రీ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. అంగన్వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్ శిక్షణ కోసం అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీతో ఒప్పందం చేసుకున్నారు. అంగన్వాడీ టీచర్లకు ఇంగ్లిష్‌పై శిక్షణ, పాలన కేంద్రాల్లో చిన్నారులకు అందిచాల్సిన సేవలపై శిక్షణని అజీమ్ ప్రేమ్జీ యునివర్సిటీ ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. అనాథ పిల్లల సంరక్షరణ ప్రభుత్వ బాధ్యత అని వ్యాఖ్యానించారు. వారికి కేవలం ఆశ్రయం కాదనిడ భవిష్యత్తు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలతో భాగస్వామ్యం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించి వారిని స్వతహగా ఎదిగేలా తీర్చిదిద్దడం తమ ప్రభుత్వ కర్తవ్యమని ఉద్ఘాటించారు. మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టి లక్ష్యాలతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపరిశ్రమల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. సమగ్ర పునరావాసం, శిక్షణ, ఉపాధి కల్పనలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య అనాథ పిల్లల జీవితాల్లో వెలుగులు నింపే మార్గదర్శక నిర్ణయంగా నిలవనుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

### తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

హైదరాబాద్: తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

### తెలంగాణ క్యాబినెట్ భేటీ.. జనగణనపై కీలక చర్చ

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చిస్తున్నారు. అయితే, స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. జనగణన–2027 కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. మే 11వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో జనగణన ప్రక్రియకు 89 వేల మంది సిబ్బందిని నియమించింది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. జనగణన 2027పై కేబినెట్ నిర్ణయాలని సీఎస్ రామకృష్ణారావు వెల్లడించారు. కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నలతో జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. హౌస్ లిస్టింగ్‌కు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను సీఎస్ వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

### తమిళనాడులో 74 లక్షల ఓట్లు తొలగింపు

గతంలో ఉన్న 6.41 కోట్ల ఓటర్లతో పోలిస్తే, ఈ ప్రక్షాళనలో ఏకంగా 74 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించడం గమనార్హం. డూప్లికేట్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, నివాసం మారుతున్న వారి వివరాలను క్షుణ్ణంగా వెరిఫై చేసిన తర్వాతే ఈ భారీ తొలగింపులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. లింగ నిష్పత్తి పరంగా చూస్తే ఈసారి కూడా తమిళనాడులో మహిళా ఓటర్లే ఆధిపత్యం ప్రదర్శిస్తున్నారు. మొత్తం 5,67,07,380 మంది ఓటర్లలో 2.89 కోట్ల మంది మహిళలు ఉండగా, 2.77 కోట్ల మంది పురుషులు, 7,617 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. డిసెంబర్ 19 నుంచి జనవరి 30 వరకు వచ్చిన లక్షలాది అప్లికేషన్లను పరిశీలించి, అర్హులైన కొత్త ఓటర్లను కూడా జాబితాలో చేర్చారు. ఈ వేసవిలో జరగబోయే ఎన్నికల కోసం ఈ జాబితానే కీలకం కానుంది.

### లంచం, అవినీతే సీఎం అసలైన స్నేహితులు'- స్టాలిన్ పై విజయ్ ఫైర్

**అధికార డీఎంకే ప్రభుత్వంపై విజయ్ తీవ్ర విమర్శలు**

**స్టాలిన్ తప్పుడు హామీలతో మోసం చేస్తున్నారని ఆరోపణ**

**టీవీకే, డీఎంకే మధ్యే అసలు రాజకీయ పోరాటమని స్పష్టం**

**విజిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపు**

ఢిల్లీ : తమిళనాడు రాజకీయాల్లో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, నటుడిగా స్టార్‌డమ్ సాధించి రాజకీయాల్లోకి అడుగుపెట్టిన విజయ్ అధికార పార్టీ డీఎంకేను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పై తీవ్ర ఆరోపణలు గుప్పిస్తూ, ఆయన అసలైన స్నేహితులు లంచం, అవినీతి, స్వార్థ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

మార్పు ఎక్కడుంది?

వెల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన విజయ్, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రచారం పూర్తిగా నాటకమని అన్నారు. "రాష్ట్రాన్ని సూపర్‌స్టార్ స్టేట్ చేశామని చెబుతున్నారు. కానీ ప్రజల జీవన స్థాయిలో మార్పు ఎక్కడుంది?" అంటూ ప్రశ్నించారు. తమిళనాడు గతంలో నిజమైన అభివృద్ధిని చూసిందంటే అది కామరాజ్, అన్నాదురై, ఎంజీఆర్ వంటి మహానేతల కాలంలోనేనని గుర్తుచేశారు.

చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయంటూ!

ఆ రోజుల్లో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగేదని, ఇప్పుడు మాత్రం ప్రచారం, రాజకీయ లాభాలే ముఖ్యమైపోయాయని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వాన్ని ఉల్టా మోడల్ గవర్నమెంట్, స్టాండ్‌అప్ కామెడీ ప్రభుత్వం అంటూ ఎద్దేవా చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సాధారణ ఎన్నికలు కావని, చరిత్రాత్మక ఎన్నికలుగా నిలుస్తాయని విజయ్ పేర్కొన్నారు. "ఈసారి అందరూ కలిసి నన్నే లక్ష్యంగా చేసుకున్నారు. అయినా ప్రజలే నా బలం" అన్నారు. అసలు పోరు తన పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) డీఎంకే మధ్యేనని స్పష్టం చేశారు.

## రాజమహేంద్రవరం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు సాయం

మొదటి పేజీ తరువాయి

పాలు వినియోగించిన కుటుంబాల్లోని 75 మంది నుంచి శాంపిల్స్ సేకరించామని అధికారులు తెలిపారు. మిగిలిన అందరి నుంచి శాంపిల్స్ తీసుకుంటున్నామన్నారు. పాల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని అధికారులు వివరించారు. ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు రాజమహేంద్రవరం వెళ్లాలని ఆదేశించారు. ఇంటింటి సర్వే కొనసాగుతోంది: రాజమహేంద్రవరంలో అనూరియా (మూత్రం ఆగిపోవడం) మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు నలుగురు మృతి చెందినట్లు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి వెల్లడించారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో కొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటిటా సర్వే చేపట్టినట్లు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. కల్తీ పాలన ఆరోపణల నేపథ్యంలో పాలు పోసే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోందని, పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించినట్లు కీర్తి చేకూరి చెప్పారు. పాల వ్యాపారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించిందని అన్నారు. స్థానికుల్లో ఏ లక్షణాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ భరోసానిచ్చారు. ఏ లక్షణాలున్నా 94940 60060 ద్వారా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు.

### రాజమహేంద్రవరంలో అస్వస్థత, మరణాలపై సీఎం సమీక్ష

"ఇప్పటివరకు 73 శాంపిల్స్ సేకరించాం. ఇవాళ సాయంత్రానికి ఫలితాలు వస్తాయి. ఇంటింటి సర్వే కొనసాగుతోంది. ఎలాంటి లక్షణాలున్నా చికిత్స అందిస్తున్నాం. 42 మంది రైతుల నుంచి పాల సేకరణ జరుగుతోంది. పశువులు, వాటి ఆహారం శాంపిల్స్ సేకరించాం. పాలు, పెరుగు శాంపిళ్లను ఫుడ్ సేఫ్టీ విభాగం సేకరించింది. ఇప్పటివరకు నలుగురు మరణించారు. తాడి కృష్ణవేణి, తాడి రమణి, రాధాకృష్ణమూర్తి, శేషగిరిరావు మరణించారు. 8 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంటింటికి వెళ్లి రక్త నమూనాల సేకరణ కొనసాగుతోంది." – కీర్తి చేకూరి, జిల్లా కలెక్టర్ నాలుగుకు చేరిన అనూరియా మృతులు: ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇవాళ ఇద్దరు మృతి చెందారు. కిడ్నీ సంబంధిత సమస్యలతో ఆస్పత్రుల్లో పలువురికి చికిత్స చేస్తున్నారు. కలుషిత పాలు తాగి అస్వస్థతకు గురై బాధితులు ఆస్పత్రిలో చేరారు. రాజమహేంద్రవరం ఘటనపై వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఘటన జరిగిన ప్రాంతాల్లో పాలు, నీరు, ఇతర నమూనాల సేకరణించారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలు అధికారులు ఏర్పాటు చేశారు. ఘటనపై ఆరోగ్యశాఖ, నగరపాలక అధికారులు ఇంటింటా సర్వే చేపట్టారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది: ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి సమీక్షలు చేస్తున్నామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ తెలిపారు. పాలు సరఫరా చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. అనధికారికంగా నడుపుతున్న డెయిరీని సీజ్ చేశామని పేర్కొన్నారు. విజయవాడ నుంచి కూడా నిపుణులు వచ్చారని తెలిపారు. శాంపిళ్ల సేకరణ జరుగుతోంది. వాటి ఫలితాలు వచ్చాక మరిన్ని వివరాలు వస్తాయన్నారు.

## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి : ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ

మొదటి పేజీ తరువాయి

ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

### టీఎంసీపై విమర్శలు

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు. "బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సిటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."



**- నరేంద్ర మోదీ, భారత ప్రధాని**

### అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు. "మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

## తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా

మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ : స్వదేశీ యుద్ధవిమానం తేజస్ మళ్లీ ప్రమాద వార్తల్లో నిలిచింది. ఫిబ్రవరి 7వ తేదీన సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని వాయుసేన ఎయిర్‌బేస్‌లో ల్యాండింగ్ సమయంలో తేజస్ ఫైటర్ జెట్ రన్‌వేను దాటి వెళ్లడంతో విమానం నిర్మాణ భాగాలకు నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఆ ఘటనలో పైలట్ ముందస్తు జాగ్రత్త పడడంతో సురక్షితంగా బయటపడ్డాడు.

### తేజస్ ఫైటర్ జెట్లను భారత్ పక్కన పెట్టిందా?

బ్రేక్ వ్యవస్థలో లోపం కారణంగానే ఆ ప్రమాదం జరిగి ఉండొచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఆ ఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేయకపోయినా, భారత వాయుసేన ముందు జాగ్రత్త చర్యగా తమ వద్ద ఉన్న దాదాపు 30 సింగిల్‌సీట్ తేజస్ విమానాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. ప్రతి విమానాన్ని సాంకేతికంగా పూర్తిగా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాలు పరిశీలిస్తున్నట్లు సమాచారం.

### తేజస్ అంటే ఏమిటి

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారు చేసిన ఎల్‌సీఏ తేజస్ ఒక సింగిల్ ఇంజిన్, మల్టీ రోల్ ఫైటర్ జెట్. దీన్ని ఏరానాటికల్ డెవలప్ మెంట్ ఏజన్సీ అభివృద్ధి చేసింది. గగనతల రక్షణ, సముద్ర పర్యవేక్షణ, కచ్చితమైన దాడులు వంటి అనేక మిషన్లకు అనువుగా ఆ విమానాన్ని రూపొందించారు. 2003లో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయూ దీనికి తేజస్ అనే పేరు పెట్టారు. సంస్కృతంలో తేజస్ అంటే కాంతి, శక్తి అనే అర్థం.



### ఇప్పటివరకు ఎన్ని ప్రమాదాలు జరిగాయంటే

తేజస్ విమానాలు 2016 నుంచి వాయుసేనలో సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు మూడు ప్రధాన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మొదటి ఘటన 2024 మార్చిలో రాజస్థాన్ లోని జైసల్మేర్ సమీపంలో జరిగింది. ఆపరేషనల్ ట్రైనింగ్ సమయంలో తేజస్ విమానం కూలిపోయింది. అయితే పైలట్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆ ఘటనపై విచారణ కమిటీని నియమించారు.

### రెండో ప్రమాదం ఎక్కడ జరిగిందంటే

రెండో ప్రమాదం 2025 నవంబర్‌లో దుబాయ్ ఎయిర్ షోలో జరిగింది. ఎయిర్ డెమోన్స్ట్రేషన్ సమయంలో విన్యాసాలు చేస్తుండగా విమానం అదుపు తప్పి నేలమీద పడిపోయింది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. దీనిపై కూడా విచారణ చేపట్టారు. ఇప్పుడు తాజా ఘటన మూడోది. అయితే ఇది క్రాష్ కాకపోయినా, రన్‌వే దాటడం వల్ల విమానం దెబ్బతినడం ఆందోళన కలిగిస్తోంది.

### తేజస్ విమానాల డెలివరీలపై ప్రభావం?

ఇప్పటికే తేజస్ తయారీ, సరఫరా విషయంలో ఆలస్యం జరుగుతోంది. 2021లో రక్షణ మంత్రిత్వ శాఖ 83 తేజస్ వీఎ–1ూా జెట్ల కొనుగోలుకు భారీ ఒప్పందం కుదుర్చుకుంది. తర్వాత మరిన్ని 97 విమానాలకు మరో ఒప్పందం జరిగింది. కానీ ఇంజిన్ల సరఫరాలో జాప్యం కారణంగా ఉత్పత్తి షెడ్యూల్ వెనుకబడింది. ముఖ్యంగా జీఈ ఎయిర్ స్పేస్ ఇంజిన్ల డెలివరీల్లో ఆలస్యం కావడం ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం తేజస్ పై మరింత ఒత్తిడి తీసుకువచ్చే అవకాశముంది.

### సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ

అయినప్పటికీ, వాయుసేన వర్గాలు తేజస్‌పై పూర్తి విశ్వాసమే ఉందని, భద్రతా ప్రమాణాలను మరింత కఠినంగా అమలు చేస్తామని చెబుతున్నాయి. తేజస్ జెట్లను పూర్తిగా పక్కన పెట్టినట్లు ప్రచారం జరుగుతున్నా, అది తాత్కాలిక జాగ్రత్త చర్య మాత్రమేనని స్పష్టం చేస్తున్నాయి. సాంకేతిక తనిఖీలు పూర్తయిన తర్వాత మళ్లీ సేవల్లోకి తీసుకొస్తారు. స్వదేశీ యుద్ధవిమానంగా దేశ గర్వంగా నిలిచిన తేజస్ ప్రాజెక్ట్‌కు ఘటనలు సవాళ్లుగా మారినా, లోపాలను సరిదిద్దుతూ మరింత మెరుగైన భద్రతతో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా వాయుసేన కృషి చేస్తోంది.

## ఏపీ అసెంబ్లీలో జైళ్ల సంస్కరణల బిల్లుకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఈరోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల 8వ రోజున రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత 'జైళ్లు, సంస్కరణల చట్టం సవరణ బిల్లు'ను ప్రవేశపెట్టగా, సభ దీనికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అనిత, జైళ్లను కేవలం శిక్షా కేంద్రాలుగా కాకుండా సంస్కరణాలయాలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష కల్పించే విషయంలో ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, కేంద్రం నిర్దేశించిన చట్టాలకు అనుగుణంగా రాష్ట్రంలోనూ సంస్కరణలు అమలు చేస్తామని ఆమె ప్రకటించారు. జైలు గోడల మధ్య కూడా మానవీయ విలువలు కాపాడాలన్న ఉద్దేశంతో మహిళా ఖైదీల పిల్లల కోసం ప్రత్యేకంగా అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఖైదీల నేరచరిత్ర, ప్రవర్తన ఆధారంగా వారిని కేటగిరీలుగా విభజించి, వారిలో మానసిక పరివర్తన తెచ్చేందుకు 'ఓపెన్ ఎయిర్ జైళ్ల'ను అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఖైదీలు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా వ్యవసాయం మరియు ఇతర వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తామని, వారు చదువుకునేందుకు మరిన్ని అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. జైళ్లలో సిబ్బంది కొరత, ముఖ్యంగా మహిళా సిబ్బంది లేకపోవడం వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను ఆయన సభ దృష్టికి తెచ్చారు. 60 ఏళ్లు దాటిన వృద్ధ ఖైదీలకు, చిన్న చిన్న కేసుల్లో ఇరుక్కున్న వారికి సత్ప్రవర్తన ప్రాతిపదికన క్షమాభిక్ష ప్రసాదించాలని ఆయన కోరారు. గత ప్రభుత్వ హయాంలో తాము కూడా జైలు అనుభవాలను చూశామని గుర్తు చేసుకుంటూ, ఖైదీలు విడుదలయ్యాక జనజీవన స్రవంతిలో కలిసేలా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ వివరణ అనంతరం బిల్లు ఆమోదం పొందడంతో, త్వరలోనే వందలాది మంది ఖైదీల విముక్తికి మార్గం సుగమం కానుంది.



## భారత్ ట్యాక్సీ'తో కనీస ఆదాయం'- క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పిన అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

అమూల్ మాదిరి సహకార మోడల్

భారత్ ట్యాక్సీని దేశంలో విజయవంతమైన సహకార సంస్థ అమూల్ నమూనాలో తీసుకొస్తున్నామని షా వివరించారు. రైతులు కలిసి అమూల్‌ను భారీ సంస్థగా తీర్చిదిద్దినట్లే, డ్రైవర్లు కలిసి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ సంస్థల్లో లాభాలు యజమానులకు వెళ్లిపోతే, ఇక్కడ మాత్రం సభ్యులకే తిరిగి చేరుతాయని అన్నారు.

డ్రైవర్లే భాగస్వాములు

కేవలం రూ.500తో షేర్ కొనుగోలు చేసి డ్రైవర్లు కంపెనీలో భాగస్వాములవుతారు. లాభాల్లో 80 శాతం డ్రైవర్లకు కిలోమీటర్ల ఆధారంగా పంపిణీ చేస్తారు. మిగిలిన 20 శాతం సంస్థ అభివృద్ధి కోసం నిల్వ ఉంచుతారు. కంపెనీ బోర్డులో కూడా డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు. వారి సమస్యలు నేరుగా పాలన స్థాయిలో వినిపించేలా వ్యవస్థ రూపొందించామని చెప్పారు.

మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్త సేవలు

ప్రస్తుతం ఢిల్లీ–ఎన్‌సీఆర్, రాజ్‌కోట్‌లలో సేవలు ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫారమ్‌ను మూడు సంవత్సరాల్లో దేశంలోని ప్రతి ప్రధాన నగరానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రారంభ దశలో కొంత సమయం పట్టినా, తర్వాత డ్రైవర్లకు లాభాలు స్పష్టంగా కనిపిస్తాయని షా తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు సహనం పాటించాలని కోరారు.

మహిళలకు 'సారథి దీదీ'

మహిళా ప్రయాణికుల భద్రత దృష్ట్యా యాప్‌లో సారథి దీదీ అనే ఫీచర్ తీసుకురానున్నారు. ఒంటరిగా ప్రయాణించే మహిళలు మహిళా డ్రైవర్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రయాణం కూడా సురక్షితంగా మారుతుందని చెప్పారు.

ఫిర్యాదు వ్యవస్థ, రుణాలు

డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్, కాల్ సెంటర్, ప్రత్యక్ష కేంద్రాల ద్వారా మూడు స్థాయిల ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహన రుణాలు సహకార బ్యాంకుల ద్వారా సులభంగా అందిస్తారు. బీమా సేవలను ×ఖీఖీజూా టోకియో జనరల్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యంగా తక్కువ ప్రీమియంతో అందించనున్నారు.

కమిషన్ లేకుండా సేవలు

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు డ్రైవర్ల ఆదాయంలో 2530 శాతం వరకు కమిషన్ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. అయితే భారత్ ట్యాక్సీ మాత్రం డ్రైవర్ల నుంచి ఎలాంటి కమిషన్ తీసుకోదని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమను తాము డ్రైవర్ గా కాకుండా సారథిగా భావించాలని షా సూచించారు.

ఏదైనా గౌరవప్రదమే: అమిత్ షా

కష్టపడి చేసే పని ఏదైనా గౌరవప్రదమేనని చెప్పారు. మొత్తంగా డ్రైవర్ల ఆదాయం, భద్రత, గౌరవం అనే మూడు అంశాలను కేంద్రంగా

# త్రిశక్తి ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆలయం ముస్తాబు



**విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని శ్రీ మహంకాళి, శ్రీ పెద్దమ్మతల్లి, శ్రీ నల్ల పోచమ్మ త్రిశక్తి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాటు జయరాములు,ఆలయ అధ్యక్షులు కదుల్లా ఎల్లేష్,సీనియర్ నాయకులు ఎల్లా వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని అన్నారు.ఉత్సవాలు జరిగే అన్ని రోజులలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరుగును. కన్నుల పండువగా జరగనున్న ఈ మహాకార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ దైవ కార్యానికి, ధన,వస్తు రూపేణా సహకరించి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఏళ్ల వెంకటేశం, కుమార్, కోశాధికారి నరేష్, కార్యవర్గ సభ్యులు రమేష్, కుమార్ కాటు కుమార్,కృష్ణ, మల్లేశం,ముదిరాజ్ సంఘం సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# టేకులగూడెం గుత్తికోయ హామ్లెట్‌కు సోలార్ ప్లేట్లు, లైట్లు పంపిణీ

### ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు



**విజేత, పినపాక :** పినపాక మండల పరిధిలోని టేకులగూడెం గుత్తికోయా గ్రామంలో ఏడుళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ నేతృత్వంలో సోలార్ ప్లేట్లు, సోలార్ లైట్లు పంపిణీ చేశారు. సోమవారం ఈ వయ్యారం పోలీస్ స్టేషన్ లో గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఇళ్లలో విద్యుత్ సౌకర్యం పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో ఈ సోలార్ పరికరాలు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రాత్రివేళల్లో వెలుతురు కల్పించడం ద్వారా విద్యార్థుల చదువుకు, కుటుంబాల భద్రతకు ఇది తోడ్పడనుందన్నారు. ఈ సందర్భంగా గుత్తికోయా ప్రజలు తమ అవసరాలను గుర్తించి సహాయం అందించిన తెలంగాణ పోలీసు శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లప్పుడూ తమకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న పోలీసు సిబ్బందిని వారు అభినందించారు.

# కత్తితో దాడి చేసిన కార్పొరేటర్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** ఓ వివాదంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ ఆవేశాన్ని అదుపులో ఉంచుకోలేక ఓ వ్యక్తిపై 4 డివిజన్ కార్పొరేటర్ కత్తితో దాడి చేసినట్లు విశ్వసనీయ సమాచారం ప్రస్తుతం ఎంజీఎంలో చికిత్స పొందుతున్న బాధితుడు లక్ష్మణ్ తన అన్న రఘు పై కత్తితో కార్పొరేటర్ దాడి చేస్తుండగా ఆపడంతో లక్ష్మణ్ గాయాలు అయినట్లు సమాచారం కేయూ పీఎస్ లో కేసు నమోదు,కేసు దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు,

# మహిళా సంఘం భవనానికి భూమి పూజ





**విజేత బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పరిధిలోని బలన్ పూర్ గ్రామంలో మహిళా సాధికారతను ప్రోత్సహించే లక్ష్యంతో మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలకు సమావేశాలు, శిక్షణలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదిక అవసరాన్ని గుర్తించి ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పూసల ప్రియాంక-భీమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంఘ భవనం కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్లేనా రాజేందర్, పంచాయతీ సెక్రటరీ ప్రదీప్, సీసీ తొడసం ఈశ్వర్ తో పాటు గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవనం నిర్మాణం పూర్తయిన తరువాత మహిళలకు సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు నిర్వహించేందుకు విస్తృత అవకాశాలు కలుగుతాయని గ్రామ నాయకులు తెలిపారు. గ్రామాభివృద్ధి, మహిళా సాధికారత మరియు సామాజిక ఐక్యతకు ఈ భవనం ఒక ముఖ్యమైన కేంద్రంగా మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళలు స్వయం ఉపాధి, పొదుపు మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనేందుకు ఈ సంఘ భవనం ప్రేరణ కలిగిస్తుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# వరంగల్ ప్రజలను మోసం చేస్తున్న సీఎం - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

### కాంగ్రెస్కు కేరఫ్ కక్షపూరిత రాజకీయాలు..
### జనత గ్యారేజ్ లా...బిఆర్ఎస్ పార్టీ
### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే , బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దాస్యం మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ... ఈ రెండున్నర సంవత్సరాల కాలం టైం పాస్ చేస్తున్నారని,420 హామీలు 6 గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ ఆ హామీల అమలు మరిచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రజల తరపున పోరాడుతున్నాం అని తెలిపారు జనతా గ్యారేజ్ లాగా మా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు పని చేస్తున్నాయి. దేవాదుల ప్రాజెక్టును 90 శాతం బీఆర్ఎస్ పార్టీ పూర్తి చేసింది. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం రెండేళ్లలో పూర్తి చేయలేకపోయిందని వాపోయారు,హరీష్ రావు మొన్న దేవాదుల పరిశీలనకు వస్తే అధికారులు వారికి కనీసం ప్రోటోకాల్ ఇవ్వలేదాని, రైతులకు కనీసం సాగునీరు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు నిన్న జరిగిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల సమావేశములో పార్టీ కోసం 1000 కోట్లు వెచ్చిస్తా అని చెపుతున్నారు అది ఎవరి సొమ్ము అని ప్రశ్నించారు అవినీతి సొమ్ము చేసేందుకు కాంగ్రెస్ అభివృద్ధి పనులకు వాడుకుందన్నారు, మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. నిన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టును 2027 డిసెంబర్ చివరికల్లా పూర్తి చేసి ప్రజలకు అందిస్తా అన్నారు... ఇదే ముఖ్యమంత్రి 2024 ఆగస్ట్ 21 న పూర్తి చేస్తామని, ఇదే కాంగ్రెస్ మంత్రులు మాట్లాడుతూ 2025 న పూర్తి చేస్తా అని చెప్పారు ఒకే ప్రభుత్వం, మంత్రివర్గం ఇన్ని సార్లు మాటలు మార్చడం, ప్రజలను ఏమార్చడమే సిగ్గు ఉందా రేవంత్ రెడ్డి... విహారాయత్రకు వచ్చినట్టు 50 నిమిషాలు పర్యటన చేసి వెళ్లిపోయావు... కనీసం ఒక్క పూట కూడా సమీక్ష చేయలేని సి ఎం వరంగల్ ప్రజలను మోసం చేస్తునారన్నారు దేవాదులకు హరీష్ రావు రాగానే ముఖ్యమంత్రి వచ్చి విహారాయత్రకు చేసి వెళ్లిపోయారు... కేవలం కేరళలో జరిగే ఎన్నికల ఫండ్ కోసం మాత్రమే దేవాదుల నిర్మాణంపై ఈ సమీక్షలు చేస్తున్నారాని, దేవాదుల మూడో ఫేజ్ నిర్మాణ వ్యయాన్ని 17000 కోట్ల అంచనా వేసి ఇప్పుడు 24,000 కోట్లకు ఎలా పెంచారుఅని ప్రశ్నించారు పెంచిన 7 వేల కోట్లలో కాంట్రాక్టర్లను నుంచి కాంగ్రెస్ వేల కోట్లు దండుకోనుంది అంతేకాకుండా... వరంగల్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము...రేవంత్ రెడ్డి ప్రభుత్వం మనల్ని మోసం చేస్తోందన్నారు కేసీఆర్, కేటీఆర్ దృష్టికి దేవాదుల అంశాన్ని తీసుకొని, దేవాదుల మోసంపై రానున్న రోజుల్లో రైతుల పక్షాన ఆందోళనలు చేయబోతున్నామని, నిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ను గాలికి వొదిలేయం అని మాట్లాడిన రేవంత్ రెడ్డి... గతంలో కాళేశ్వరం కూలేశ్వరం అన్నాడు, పడావు పడింది అన్నారు.. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి రోజుకో మాట మాట్లాడుతూ... తన చిల్లర తనాన్ని చాటుకుంటున్నాడు

**మాజీ మంత్రివర్యులు తాటికొండ రాజయ్య మాట్లాడుతూ...**

వరంగల్ జిల్లాకు హరీష్ రావు వచ్చి 24 గంటలు కాకముందే రాష్ట్ర సీఎం ఆగమేఘాల మీద వచ్చి గాలిలో వచ్చి, గాలిలోనే వెళ్లిపోయారు ముఖ్యమంత్రి మాటలకు, మంత్రుల మాటలకు, ఎమ్మెల్యేల మాటలకు పొంతన లేదు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేనందుకు ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి కి పిండాలు పెట్టె కార్యక్రమాలు చేయబోతున్నాము దేవాదుల గురించి గొప్పగా చెప్పుకొనే శ్రీహరి, కాంగ్రెస్ , టీడీపీ ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదన్నారు కేసీఆర్ 7 వేల కోట్లు కేటాయించి అసంపూర్తిగా ఉన్న దేవాదుల ఫేజ్ 1, ఫేజ్ 2లను పూర్తి చేసి, ఫేజ్ 3 ప్రణాళికలు పనులు ప్రారంభించారు.కానీ రెండేళ్లు దాటినా దేవాదులలో తట్టెడు మట్టి తీయలేదాని, దేవాదుల మోటార్లు ఆన్ చేయలేని దద్దమ్మలు కాంగ్రెస్ మంత్రులన్నారు కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు జానకి రాములు, చందర్, అఫ్జల్, మట్టపెల్లి రమేష్, పులి రజినీకాంత్, నార్లగిరి రమేష్, జనార్ధన్ గౌడ్, దశరథం, రఘు, నయిమొద్దీన్, కోటిలింగం, వినోద్ కుమార్, రామ్మూర్తి, రాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం లో మహిళలకు భద్రత భరోసా కరువైంది

### మున్సిపల్ చైర్పర్సన్ మంజుల





**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** గంజాయి మత్తు పదార్థాలు విచ్చల విడిగా పెరిగిపోవడమే ఇలాంటి సమస్యలకు దారితీస్తుంది. అధికార పార్టీ కి చెందిన వ్యక్తి కావడం వల్లే పోలీస్ లు ఇంత ఉదాసినంగా ఉన్నారన్న ఆరోపణలు లు వస్తున్నాయ్, జిల్లాకు ఇద్దరు మహిళా అధికారులు నేతృత్వం వహిస్తున్న ఇలాంటి చర్యలు జరగడం శోచనీయం. నిందుతుని పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ప్రభుత్వం బాధిత మహిళకు అన్ని విధాలుగా అండగా ఉండాలని డిమాండ్ చేస్తున్నం. నిందితుడుని కఠినంగా శిక్షించి,చట్టరీత్యా చర్యలు చేపట్టాలి బాధితురాలుకు తగిన న్యాయం చేయాలి బాధితురాలుకు అండగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ. సిద్దిపేట పోలీసు కమిషనర్, జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేసిన సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు, బీఆర్ఎస్ పార్టీ మహిళ ప్రతినిధుల బృందం. సిద్దిపేట పట్టణ కాళ్లకుంట కాలనీకి చెందిన సదరు మహిళపై ఇటీవల సాదుల సాయి ప్రతాప్ అనే వ్యక్తి గంజాయి మత్తులో విచక్షణ కోల్పోయి అట్టి మహిళను బలవంతంగా బలాత్కారం చేయడం ద్వారా అట్టి మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉందని తెలుసుకొని ఈరోజు సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొండం సంపత్ రెడ్డి, పాల సాయిరాం, పట్టణ కౌన్సిలర్లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని సదరు మహిళను పరామర్శించి, మనోధైర్యం తెలియజేసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారి ఆదేశాల మేరకు తక్షణ సహాయం క్రింద పదివేల రూపాయల నగదును అందజేసిన సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరు మంజుల రాజనర్సు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు మహిళలకు రక్షణ కరువైందని,రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ సక్రమంగా విధులు నిర్వహించడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు లోతైన సమాచారాన్ని సేకరించి, బాధితురాలకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ కోరారు. బాధితురాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈసందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కలిసి వినతి పత్రం అందజేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్, కొండం కవిత, గోపాలపురం దీప్తి, బంధారం శ్రీలత, దాసరి భాగ్యలక్ష్మి, కాటం శోభారాణి, బీఆర్ఎస్ నాయకురాలు నందాదేవి, బూర విజయ,గాడిపల్లి అరుణ రెడ్డి పాల్గొన్నారు.

# అసెంబ్లీలో ఇవీ చర్చించాలి!

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజేత,హైదరాబాద్ ప్రతినిధి:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రెటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు కోరుతూ ఎమ్మెల్యేలందరూ ఉదయం తొమ్మిదికి అసెంబ్లీ సమావేశాలకు రావాలని, సమస్యలను సీరియస్‌గా చర్చించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ఆదేశించటం అభినందనీయ. అయితే ఏ సమస్యల మీద చర్చిస్తారో తెలియదు. ముఖ్యంగా పట్టణాలలో ఇంటి పన్ను విషయం చర్చించాలి.. గత ప్రభుత్వం హౌస్ టాక్స్ ప్రతి సంవత్సరం 15 శాతం పెంచుతూ బిల్ తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా దానినే కొనసాగిస్తుంది. అంటే ప్రతి సంవత్సరం15 శాతం. ఇలా పెంచుకుంటూ పోతే చివరికి సామాన్యుడికి టాక్స్ కట్టలేని స్థితి వస్తుంది?కనుక తక్షణమే 15 శాతం ఇంటి పన్ను కలుపుతూ పోయే బిల్లు రద్దు పరచేలా అసెంబ్లీలో చర్చించాలి. రద్దు చేయాలి, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినా బస్టాండుకు వెళ్ళినప్పుడు మరుగుదొడ్లు వాడితే మాత్రం ఐదు రూపాయలు చెల్లించాల్సి వస్తున్నది. పక్క రాష్ట్రమైన తెలంగాణలో హైదరాబాద్ గాంధీ బస్టాండులో తాటికాయంత అక్షరాలతో "ఉచిత మూత్రశాల" అని ఉంటుంది. సినిమా హాళ్లు, హోటళ్లకు వెళ్లినా ఉచిత మూత్రశాల ఉంటుంది. విజయవాడ, గుంటూరులో, అన్ని బస్టాండ్లలో ఐదు రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. కనుక తక్షణమే ఆర్టీసి బస్టాండుల్లో ఉచిత మూత్రశాలలు ఏర్పాటు చెయ్యాలి. తరువాత రాష్ట్రంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి ఆశ్రమాల పేరుతో మోసం చేస్తున్నారు. తక్షణం ఈ అంశాలపైనా అసెంబ్లీలో చర్చించి, తగు చర్యలకు ఆదేశించాల్సిందిగా..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి,వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 154 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. ముందుగా గత ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ, పంచాయతీ రాజ్ శాఖా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి అర్జీని పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ శాఖకు 72, గృహ నిర్మాణ శాఖకు 17, జిల్లా పంచాయతీ అధికారికి 15, డీఆర్డీఓకు 8, జిల్లా సంక్షేమ శాఖకు 7, ఎండీ సెస్ కు 6, ఎస్డీసీకి 5, జిల్లా విద్యాధికారి, ఉపాధి కల్పన అధికారికి 4 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా వైద్యాధికారికి మూడు చొప్పున, ఎస్పీ కార్యాలయానికి 2, జిల్లా అటవీశాఖ అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ, జిల్లా ట్రెజరీ శాఖ, పశు సంవర్ధక శాఖ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, సిరిసిల్ల, ఎంపీడీఓ ఎల్లారెడ్డిపేట, డీఎం ఆర్టీసీ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్





**విజేత,సిద్దిపేట ప్రతినిధి:** స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వార్షిక క్రీడా పోటీలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం క్రీడలను ఉద్దేశించి ప్రసంగించారు. ఇటీవల జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో సిద్దిపేట కమిషనరేట్ పోలీసులు అద్భుత ప్రతిభ కనబరిచిందని కమిషనర్ ప్రశంసించారు.

**ఈ పోటీల్లో మన సిద్దిపేట విభాగం:**

3 బంగారు పతకాలు

2 వెండి పతకాలు

7 కాంస్య పతకాలు

మొత్తం 12 పతకాలను సాధించి కమిషనరేట్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటిన విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.నిరంతరం విధులతో ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వల్ల తోటి సిబ్బందిలో స్ఫూర్తిని నింపుతాయని, మైదానంలో ఆడే శారీరక క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. అధికారులు మరియు సిబ్బంది సమయాన్ని వృథా చేసే, ఆర్థికంగా నష్టపరిచే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆకర్షితులు కావద్దని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** కూరగాయల మార్కెట్ కమిషన్ దారులు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ని మార్కెట్ ఆఫీస్ లో సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కు సంబందించిన పలు సమస్యలు చైర్మన్ దృష్టికి తీస్కొని రాగ వాటిని తెలంగాణ శాసనసభ సబాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారంతో త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కమిషన్ దారుల అధ్యక్షులు కిష్టారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లా రెడ్డి, వెంకట్ రెడ్డి, షరీఫ్, గోవర్ధన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సుభాష్ రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి:





**విజేత, కరీంనగర్ ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి వెను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థకు 41, హౌసింగ్ శాఖకు సంబంధించి 37 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పసిపాపను చంపిన అహంకారపు వ్యక్తిపై మర్డర్ కేసు నమోదు చేయాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి




**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి మాట్లాడుతూ.నాగర్ కర్నూలు జిల్లా, కుమ్మెర గ్రామంలో రజక (చాకలి )కులస్తులు గుడిలోకి వచ్చారని రెడ్డి కులానికి చెందిన తుకారాం రెడ్డి తన అనుచరులు, రజకులను విచక్షణ రహితంగా కొట్టి రెండు నెలల పసికందును కాలితో తన్ని చంపిన విషయాన్ని ధర్మ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని,రెడ్డి,వెలమలకు ఓట్లు వేస్తే గుడికి వెళ్లిన, బడికి వెళ్లిన అణగారిన వర్గాలకు చెందిన వారు చనిపోవాలా? ఇదేనా ప్రజా పాలన అంటే? రెడ్డి అగ్ర కులానికి చెందిన వ్యక్తిపై మర్డర్ కేస్ నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ,సర్పంచ్ పదవి నుండి తొలగించాలని ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని భారత రాజ్యాంగం కల్పించిన సమన్యాయం కల్పించాలని పోలీస్ యంత్రాంగానికి, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలి..

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ శర్మ.



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధించిన అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఆయా దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయక తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి లాప్టాప్ అందజేత



**విజేత దేవరకద్ర :**దేవరకద్ర పట్టణంలోని రైల్వేస్టేషన్ ఏరియాకు చెందిన ఖాదర్ గారి కుమారుడు సల్మాన్ ఇంజనీరింగ్ చదువుల నిమిత్తం లాప్ టాప్ ను అవసరం కాగా ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో. చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అందజేశారు , ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యపై చర్యలు

### సర్పంచ్ ఎలకపల్లి రమేష్



**విజేత,గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామపంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ తెలిపారు.సర్పంచ్ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలోని ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి వహించి చర్యలు చేపట్టామని అన్నారు. మంచినీటి బోరు పనిచేయకపోవడంతో గత కొన్ని రోజులుగా గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా ఎండాకాలం మంచినీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మంచినీటి బోరును మరమ్మత్తులు చేయించి గ్రామస్తులకు నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి, శనిగరపు భద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.వేసవికాలంలో తాగునీటికిఇబ్బంది లేకుండా బోర్ ను మరమ్మత్తులు చేయించి మంచినీటిని అందిస్తున్నందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్ద శంకరంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమం

### ప్రజా వేదికలో దరఖాస్తులు స్వీకరణ



**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండల ప్రజా వేదికలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలను సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మార్వో ప్రభుదాస్, ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ తో పాటు ఎంపీడీవో ఇతర మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినితులను స్వీకరించారు. ప్రజా వాణి ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సందర్భంగా అధికారులు ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికితీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పోతుగల్లు సర్పంచ్ ఎలిగేటి తిరుపతి..



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన కొమురోజు రాజ్ కుమార్ ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో కమలాపురం మండలం మర్రిపల్లి గూడెంకు చెందిన త్రివేణితో వివాహం జరిగింది. సోమవారం పోతుగల్లు గ్రామంలో రాజ్ కుమార్-త్రివేణి దంపతుల రిసెప్షన్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పోతుగల్లు గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి నూతన వధూవరులకు ఆశీర్వదించి గిఫ్ట్ ఇచ్చి..శుభాకాంక్షలు తెలిపారు. ఏడడుగుల అనుబంధంతో..మూడుముళ్ల బంధంతో ఏకమైన ఈ జంట నిండు నూరేళ్లు పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో కలిసిమెలిసి కలకాలం నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన వెంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఆవరణ లో ఉచిత వైద్య శిబిరం



**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్ఓ రాజగోపాల్, వైద్యాధికారి సందీప్ రెడ్డి లు గ్రామంలోని 235 మందికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్లడ్ టెస్ట్ లు ఈసీజీ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.32 మందికి బ్లడ్ టెస్టులు,18 మందికి ఈసీజీ చేసినట్లు వారు తెలిపారు.ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినందుకు వైద్యాధికారులకు, గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ అక్కవరం భవాని శివప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కాశబోయిన విజయ లక్ష్మి, వార్డు సభ్యులు పోతరవేణి అనిల్, చెరుకు సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎన్ఎం స్వరూప రాణి, ఇతర వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఎంఈఓ జయప్రద ను సన్మానించిన గ్రామస్తులు



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండల విద్యాధికారిగా జయప్రద సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు జయప్రదకు ఇన్చార్జి ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించాగా ఇందుర్తి గ్రామ వార్డు సభ్యులు ఉప సర్పంచ్ చింతపూల అనిల్ లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ సీనియర్ జర్నలిస్టు గాదె రఘు నాథ్ రెడ్డి ఇతర వార్డు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్చం అందజేసి, ఘనంగా సత్కరించారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ సమావేశం ఏర్పాటు





**విజేత, పినపాక :** గ్రామాల అభివృద్ధి, పారదర్శక పరిపాలన లక్ష్యంగా గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. సోమవారం పినపాక మండలంలోని రైతు వేదిక భవనంలో, పినపాక ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామసభల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పనుల్లో పారదర్శకత, బాధ్యతాయుతమైన వ్యవహారం అవసరమని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సెక్రటరీ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కిషన్ నాయక్ సేవలు ఆదర్శనీయం



**విజేత మహబూబాబాద్ :** కురవి మండలం కొత్తూరు సి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పది సంవత్సరాలు పనిచేసిన హెడ్మాస్టర్ గూగులోతు కిషన్ నాయక్ తాను పనిచేసిన 10 సంవత్సరాల కాలంలో పేదలకు అనాధలకు పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారం అందించడమే కాకుండా జిల్లాలో ఏ స్కూలు లేనివిధంగా గొప్ప స్థాయిలో తీర్చిదిద్ది వందల సామాజిక చైతన్య కార్యక్రమాలు చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ పీడిత శ్రామిక వర్గాల కోసం ఎనలేని సేవలు చేస్తూ తన సొంత డబ్బులతో వందల మందికి సహాయం అనేక ప్రముఖ పాఠశాలలో అనేక ప్రభుత్వ పాఠశాలలో విద్య అందించుటగా విద్యను అందించుట గాను తన సేవలు అమూల్యమైనవి వారు చేస్తున్న సేవలు గుర్తింపుగా గ్రామ సర్పంచ్ బాదావతు చిన్ని కిషన్ నాయక్ స్వగృహంకు వచ్చి నేడు ఘన సన్మానం చేశారు.కొత్తూరు గ్రామంలో పలువురు పెళ్లిళ్లకు దినాలకు చదువుకుంటున్న విద్యార్థులకు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తూ ఎంతోమందికి గురుకుల పాఠశాలలో ఏకలవ్య పాఠశాలలో చేరేందుకు తన వంతు కృషి ఎంతో ఉందని వివిధ శ్రామిక విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం కొత్తూరు గ్రామానికి ఎంతో అమూల్యమైనదని కొనియాడారు.ఎప్పుడూ పేద పీడిత శ్రామికుల కోసం కొత్తూరు గ్రామ ప్రజలకు ఎప్పుడు అండ ఉండాలని గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.నాడు పని చేసిన హెచ్ఎం కిషన్ నాయక్ సేవలు కొత్తూరు గ్రామానికి ఎంతో ఆదర్శమైందని సర్పంచ్ కొనియాడారు.ఈ కార్యక్రమం లో నాయకులు మలిశెట్టి వేణు వార్డు సభ్యులు చిట్టూరి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం కప్ ముగింపు కార్యక్రమం..

### ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని..

### విజేతలకు బహుమతుల ప్రదానం...




**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** జిల్లాస్థాయి ఛీఫ్ మినిస్టర్స్ కప్ ముగింపు కార్యక్రమం హనుమకొండలోని జె ఎన్ ఎస్ స్టేడియం లో ఘనంగా నిర్వహించారు. గత నాలుగు రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ క్రీడా పోటీలకు ముగింపు పలుకుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా సీఎం కప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,డివై ఎస్ ఓ అశోక్,నాయకులు లక్ష్మణ్ ,సారంగపాణి ఇతర అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## అశోక టాకీస్ జంక్షన్‌లో ఆటోమేటిక్ కెమెరాలు -- ట్రాఫిక్ నియమాలపై కఠిన చర్యలు




**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** అశోక టాకీస్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయడానికి కీలక నిర్ణయం తీసుకోబడింది. ఆర్ఎం సూచనల మేరకు ఫిబ్రవరి 23, 2026 సోమవారం నుంచి జంక్షన్‌లో ఆటోమేటిక్ ట్రాఫిక్ కెమెరాలు అమర్చబడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కెమెరాలు సిగ్నల్ ఉల్లంఘనలను స్వయంచాలకంగా గుర్తించి, నియమాలు అతిక్రమించిన వాహనదారులపై వెంటనే జరిమానా విధించే విధంగా పనిచేస్తాయి. సిగ్నల్ జంప్ చేసినట్లయితే రూ.1050/- జరిమానా నేరుగా సంబంధిత వాహన యజమాని ఖాతా నుండి ఆటోమేటిక్‌గా కట్ అవుతుందని స్పష్టం చేశారు. ఏ డి ఎస్ /డబ్లు 2 డిపో ఆధ్వర్యంలో ఈ సమాచారాన్ని డ్రైవర్లకు చేరవేసారు. ముఖ్యంగా ఆటో, బస్సు ఇతర వాణిజ్య వాహన డ్రైవర్లు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఖచ్చితంగా పాటించాలని హెచ్చరించారు. ట్రాఫిక్ క్రమశిక్షణను పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. నగర వాహనదారులు అప్రమత్తంగా ఉండి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు.

## గౌరవెళ్ళి ప్రాజెక్ట్ పై సమీక్షా సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**విజేత, హైదరాబాద్ ప్రతినిధి:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ అనేక కారణాలు లీగల్ ఇష్యూస్ వల్ల చాలా కాలం నుండి ఆలస్యం అవుతుంది. హుస్నాబాద్ మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిన అవశ్యకత , అవసరం పై మా మీద పదే పదే ఒత్తిడి తీసుకొస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో,సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ మూడు జిల్లాల కలెక్టర్ లు,రాష్ట్ర అడ్వకేట్ జనరల్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో లీగల్ ఇబ్బందులు ఎలా క్లియర్ చేయాలి. అదే విధంగా ప్రాజెక్ట్ భూసేకరణ, పనుల వేగవంతం పై ఎలా ముందుకు పోవాలో చర్చించడం జరిగింది. భూసేకరణ విషయంలో ఎలా ముందుకు పోవాలో వారికి హామీ ఇవ్వడం జరిగింది. భూసేకరణ కు వెంటనే నిధులు విడుదల చేస్తామని మంత్రి అధికారులకు హామీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో న్యాయ చిక్కులు ఎలా అధిగమించాలో చర్చించడం జరిగింది బుధవారం సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉంది..సుప్రీం కోర్టు లో ఎన్విరాన్మెంట్ కేసు గెలుస్తామని నమ్మకం విశ్వాసం ఉంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ అన్ని విధాలుగా పూర్తి చేయడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేవాదుల ప్రాజెక్టు నీళ్లు హుస్నాబాద్ నియోజకవర్గానికి రావడానికి కావల్సిన పెండింగ్ పనులు పూర్తిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

విజేత
మంగళవారం-24-ఫిబ్రవరి- 2026

# సీఎం కప్పు పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి విద్యార్థులు




**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా సీఎం కప్ లో భాగంగా చిగురుమామిడి మండలం జడ్పీహెచ్ఎస్ బొమ్మనపల్లి కి చెందిన విద్యార్థులు తాళ్ల రిచిత, బొల్లి విజయ లు ఖో ఖో పోటీలకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ పి జ్యోతి తెలిపారు.నల్లగొండ జిల్లాలో జరిగినటువంటి సీఎం కప్ క్రీడల్లో 20,21 తేదీల్లో పాల్గొనడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలాడి లక్ష్మణ్ రావు, ఎంఈఓ జయప్రద, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# ప్రధాన రహదారిపై గ్రామస్తుల ఆందోళన



**విజేత, పినపాక :** భద్రాద్రి పవర్ ప్లాంట్ సమీపంలో ధ్వంసమైన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చిక్కుడుగుంట గ్రామస్తులు సోమవారం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. భారీ వాహనాల రాకపోకలతో రహదారి గుంతలమయంగా మారిందని, ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు సరఫరా చేసే భారీ లారీలు, ఇతర వాహనాల వల్ల చిక్కుడుగుంట గ్రామం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిన్నదని, దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిరసనకారులు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, ఎన్నో నెలలుగా ఈ సమస్య కొనసాగుతోందని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే రహదారి మరమ్మత్తులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. దమ్మక్కపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ మడి స్వరూప మాట్లాడుతూ, పవర్ ప్లాంట్ అధికారుల నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. తక్షణమే స్పందించి రోడ్డును బాగుచేయాలని కోరారు. ఈ నిరసన కారణంగా రహదారిపై వాహనాల రాకపోకలకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

# వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం

**పంచాయత్ రాజ్ చట్టం, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలపై 5 రోజుల శిక్షణ.**






**విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండల పరిషత్ కార్యాలయంలో మొదటి బ్యాచ్ వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమం ఎంపీఓ ఉమా, సూపరిండెంట్ అజీం శిక్షణ అధికారులు రాజ్ కుమార్ సూరిబాబు పరాన్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఐదు రోజులు వార్డు సభ్యులకు నూతన పంచాయత్ రాజ్ చట్టం గురించి, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు అనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణలో ప్రతి ఒక్క వార్డు సభ్యులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్జున్ నగర్‌లో ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రసూల్‌పురా వార్డు--2 పరిధిలోని అర్జున్ నగర్, ఇంద్రమ్మ నగర్‌లో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే మాజీ చైర్మన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే గజ్జెల నాగేశ్, ఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ తదితరులు హాజరయ్యారు. వార్డు 5 అధ్యక్షుడు కిరణ్, వార్డు 4 సీనియర్ నాయకుడు పనస సంతోష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేవల్లపల్లి శ్రీనివాస్, వీపీ నర్సింహ, కిట్టు, షామ్‌రెడ్డి, మురళి, మద్దెల యాదగిరి, కుమార్ గౌడ్, ప్రవీణ్, గణేష్, మల్లేష్, పొన్నాల బాబు, దేవరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు వోగు రాజ్‌కుమార్, హౌదయ్య, శ్రీశైలం, సీనూ, సుమన్, సత్తి, అశోక్, ఐలయ్యలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి అనుమతినివ్వాలి

**మహిళా దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ సుధీర్ బాబు, డి.ఆర్.ఒ సంగీత.**



**విజేత, ఇబ్రహీంపట్నం :-** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లాలోని మహిళా ఉద్యోగులకు మార్చి నెల 4 వ తేదీన హెల్త్ క్యాంప్ ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికి మహిళలకు ప్రత్యేక అనుమతి ఇప్పించాలి. మార్చి 7వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడానికి అనుమతినివ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను డిఆర్ఓ ద్వారా వినతి పత్రాన్ని సమర్పించారని రంగారెడ్డి జిల్లా టిజీఓ అధ్యక్షులు డాక్టర్ కె.రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిశ్రీ, రేవతి, అలివేలు, మహేశ్వరి, సైదమ్మ, జోత్స్న, బాలేశ్వరి, డా.నరేందర్, మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి బలం... ప్రజలకు నేస్తం







**ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం**

**జిల్లా రాజకీయాల వైపు వేగంగా బయ్యని శ్రీనివాస్ రెడ్డి అడుగుల**

**విజేత తాండూరు :** జిల్లా రాజకీయాల వైపు బయ్యని శ్రీనివాస్ రెడ్డి వేగంగా అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి బలంగా... ప్రజలందరికీ నేస్తంగా ఉన్న బీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఛైర్మన్ కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు. సాధారణ స్థాయి నుంచి అసాధారణ వ్యక్తిగా మారిన బీఎస్ఆర్ అటు వ్యాపారం, ఇటు రాజకీయ రంగంలో జెట్ స్పీడుగా దూసుకపోతున్నారు. ఎక్కడా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగుతున్నారు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకునిగా మారారు. తాండూరు అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ కండువా కప్పుకున్న శ్రీనివాస్ రెడ్డి అన్న బయ్యని మనోహర్ రెడ్డి కోసం తన పదవిని త్యాగం చేసి అన్నీ తానై అన్నకు అండగా ఉండి భారీ మెజార్టీతో బయ్యని మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారు. దీంతో రాజకీయాల్లో కీలకమైన వ్యక్తిగా కొద్ది కాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి తాండూరు నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఒక వ్యక్తిగా కాదు శక్తిగా పనిచేసి తాండూరు మున్సిపల్ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడంలో ముందున్నారు. కుడి చేతికి ఆపరేషన్ అయినా తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా 36 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు వెన్నుదన్నుగా ఉండి వారి విజయానికి బాసటగా నిలిచారు. ప్రత్యర్థుల కుట్రలను పసిగట్టి అందుకు అనుగుణంగా ప్రత్యేక స్కెచ్ వేసి మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లను ఏకగ్రీవం చేశారు. ఓడుతారు అన్నచోటే గెలుపును చూపించి బీఎస్ఆర్ తనదైన ముద్రను వేసుకున్నారు. దీంతో తాండూర్ తో పాటు జిల్లా వ్యాప్తంగా బయ్యని శ్రీనివాస్ రెడ్డి రాజకీయ చతురత చర్చనీయాంశమైంది.

**జిల్లాపరిషత్ చైర్మన్ కోసం ఎదురు చూపులు...**


అసెంబ్లీ ఎన్నికల్లో మనోహర్ రెడ్డి అన్నకు ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన శ్రీనివాస్ రెడ్డి నేడు జిల్లా రాజకీయాలవైపు అడుగులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు తగ్గట్లు క్షేత్రస్థాయిలో రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. జిల్లా పరిషత్ ఎన్నికల్లో మార్పులు చోటు చేసుకోనుండడంతో జెడ్పీ చైర్మన్ జనరల్ సీటు వస్తుందన్న నమ్మకంతో పోరుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డితో శ్రీనివాస్ రెడ్డికి సన్నిహిత సంబంధం ఉండడంతో ఆయన మార్గం సులభం అయినట్లు తెలుస్తుంది. అందుకు జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం బిఎస్ఆర్ కు మొదటి ప్రాధాన్యత తెలిపినట్లు తెలిసింది. ఒకవేళ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి బీఎస్ ఆర్ కు దక్కకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాండూరు లేదా పరిగి నియోజకవర్గం నుంచి బరిలో నిలిచేందుకు సైతం సిద్ధమవుతున్నట్లు తన వర్గీయులు చర్చించుకుంటున్నారు. దీంతో కాంగ్రెస్ అధిష్టానం త్వరలో జరిగే జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తుందా..? లేదా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు చాన్స్ ఇస్తుందా..? అని తాండూరు, పరిగి నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.

**సేవే లక్ష్యంగా...**

సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభంలో వ్యవసాయం, ఫర్టిలైజర్ దుకాణం, రైస్ మిల్ తో పాటు నేడు ఆర్బీఓఎల్ సీఈఓగా ఉంటూ పెద్ద వ్యాపార వేత్తగా పేరుగాంచి ఎంతో మంది అబాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఎక్కడా ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయం అందిస్తున్నారు. నిరుపేదలకు అనారోగ్యంకు ఆర్థిక సాయంతో పాటు పేద పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు తోడ్పాటును అందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్బీఓఎల్ నుంచి దేశ రక్షణ దళానికి విరాళాలు అందిస్తున్నారు. మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

# అడవి పశువులను తరలించి రైతుల పంటలను కాపాడాలి

**మీరు తరలిస్తారా మమ్ములను తరలించుకోమంటారా... ప్రజా వాణిలో వినతి.**



**విజేత, ఇబ్రహీంపట్నం :-** బండలేమూరు గ్రామంలో అడవి పశువులు ఎక్కువై రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వాటిని ప్రభుత్వ ఇక్కడ నుండి తరలించాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ... గ్రామం పరిసర ప్రాంతంలో పశువుల బెడద ఎక్కువైందని దీని కారణంగా పది సంవత్సరాలుగా రైతులు పంటలను పండించుకునే పరిస్థితి లేకుండా అయిందని అన్నారు. గ్రామంలోని అనేక మంది రైతులు తమ పంట పొలాల్లో పశువుల బెడదతో పంటలు వేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా పంటలు వేసుకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాత్రిపూట పశువుల బెడద నుండి పంటలను కాపాడుకోవడానికి రాత్రనకా పగలనకా కాపు కాసిన రక్షణ లేకుండా పోతుంది. 10 సంవత్సరాలుగా 100 పశువుల దాకా ఉన్నాయని వాటి వలన పంటలు వేసుకోలేకపోతున్నాము. తమ పొలాలలో పంటలు వేయకుండా బీడులుగా మారి ప్రభుత్వము నుంచి వచ్చే రైతు భరోసా పథకం కూడా వర్తించడం లేదని అన్నారు. రైతు భరోసా అందకపోయినా కనీసం పంట పండించుకొని కూటగడుపుకుందామన్న పరిస్థితి లేకుండా పోయింది. అట్టి పశువులను ఇక్కడి నుండి తరలించాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. గత పది సంవత్సరాలుగా పంటలను పశువులతోటి కాపాడుకోలేక పోయాము ఇప్పుడు యాసింగులో కొద్దిపాటి వరి నాట్లను వేసుకోవడం జరిగింది. వేసిన కొద్ది రోజులలోనే అట్టి వరిచేలను వెంటనే పశువులు మేసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా అక్కడి పశువులను ఇక్కడినుండి తరలించి గోశాలకా ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నాము. ఒకవేళ ప్రభుత్వ అధికారులు తరలించని యెడల రైతులు తరలించుకోవడానికి అనుమతి అయినా ఇస్తే వాటిని మేమే తరలిస్తామని అందుకు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బండలేమూర్ మాజీ వార్డ్ మెంబర్ జాపాల శంకర్ పాల్గొన్నారు.

# లాయర్ సూర్యం కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**విజేత, పినపాక :** చిన్ననాటి స్నేహం, పాఠశాల బెంచీలపై పంచుకున్న నవ్వులు, కలిసికట్టుగా నడిచిన కలలు, ఒక్క క్షణంలో జ్ఞాపకాలుగా మారిపోయాయి. లాయర్ సూర్యం అకాల మరణం స్నేహితుల గుండెల్లో చెరగని బాధను మిగిల్చింది. ఇలాంటి విషాద సమయంలో కుటుంబం ఒంటరిగా మిగలకూడదనే భావంతో చిన్ననాటి స్నేహితులు, క్లాస్‌మేట్స్ అందరూ ఒక్కటయ్యారు. తమ బాధను అణచుకుని, సూర్యం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఇది కేవలం సహాయం మాత్రమే కాదు... స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా పులిపాటి పాపారావు, కంద్రపు వెంకటరెడ్డి, భూక్యా హథీరామ్, తలారి శ్రీబాబు, రాము పుట్ట, పిట్టల రవి, గంగపూరి రామారావు, షేక్ అహ్మద్, నర్రా రంజిత్ కుమార్, వంచర్ల రాఘవేంద్ర, నక్కా రామచందర్, జర్పుల భాస్కర్, చాపల శ్రీను, తోడేటి వీరభద్రం, రాయల శ్రీను (ఖూరా), మోడేపల్లి శివకృష్ణ, పాషా, ప్రకాష్, మందడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. దశదినకర్మ రోజున నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్నేహితులు సూర్యం జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. “సూర్యం మా జీవితంలో ఒక భాగం... అతని లేని లోటు ఎప్పటికీ తీరదు. కానీ అతని కుటుంబం ఎప్పుడూ ఒంటరిగా ఉండదు... మేమంతా ఉన్నాం” అని కన్నీటి కళ్లతో తెలిపారు. స్నేహం అంటే మాటల్లో కాదు... ఇలాంటి కష్టకాలంలో అండగా నిలబడటంలోనే అసలు అర్థం ఉందని ఈ సంఘటన మరోసారి నిరూపించింది. సూర్యం ఈ లోకంలో లేకపోయినా... అతని జ్ఞాపకాలు స్నేహితుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతాయి.

# శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే పోలీసుల లక్ష్యం

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీస్ కమిషనర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుండి వివిధ రకాల ఫిర్యాదులకు సంబందించిన 30 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకుని, పరిష్కారానికి తగు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ప్రజా సమస్యలు పై నేరుగా ఫిర్యాదులు స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని, వారి వారి సమస్యలను చట్ట ప్రకారమే పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు.

# ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం

**నియామక పత్రం అందజేసిన కలెక్టర్**



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమారి గాజుల సౌమ్య సోదరుడు గాజుల శ్రవణ్ కు ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించగా, ఈ మేరకు కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తన చాంబర్ లో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య గత నెల 23వ తేదీన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గంజాయి స్మగ్లర్లు కారుతో ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడి తొమ్మిది రోజులు మృత్యువుతో పోరాడి జనవరి 31న చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విదితమే. సౌమ్య అంత్యక్రియలను ప్రభుత్వం అధికార లాంచనాలతో జరిపించడమే కాకుండా, ఇటీవలే నిజామాబాద్ పర్యటనకు హాజరైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేతుల మీదుగా సౌమ్య కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియాను అందించారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. ఈ మేరకు సౌమ్య సోదరుడు గాజుల శ్రవణ్ కు ఎక్సైజ్ శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గా ప్రభుత్వం ఉద్యోగం కల్పించగా, కలెక్టర్ ఇలా త్రిపాఠి నియామక పత్రం అదించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంఘటన జరిగిన నెల రోజుల లోపే సౌమ్య కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, సౌమ్య సోదరుడు శ్రవణ్ కు ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని అన్నారు. బాధిత కుటుంబానికి ఇకముందు కూడా ప్రభుత్వ యంత్రాంగం తోడ్పాటుగా నిలుస్తుందని కలెక్టర్ భరోసా కల్పించారు. సౌమ్య మరణానికి కారకులైన వారిని కఠినముగా శిక్ష పడేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లోఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, సీ.ఐ స్వప్న, ఎస్.ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన చిన్నారుల చిత్ర కళా ప్రదర్శన





**విజేత, వరంగల్ ప్రతినిధి:** సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వారం పాటు సాగంటీస్ ఆర్ట్ ఛాలెంజ్ నిర్వహించగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి 436 మంది చిన్నారులు పాల్గొనగా వారం రోజులుగా వేసిన చిత్రాలు, క్రాఫ్ట్ వర్క్ లు అన్ని ఒకే చోట పోగేసి చిన్నారుల చిత్ర కళా సంత పేరిట ఆర్ట్ ఎగ్జిబిషన్ శనివారం వేములవాడ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో, కరీంనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల,మంకమ్మ తోట లో, అదే విధంగా ఆదివారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ళ వేణు మాధవ్ ఆడిటోరియం లో చిత్ర కళా ప్రదర్శన ఏర్పాటు చేయగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, ఆర్టిస్టులు కొన్ని వందల సంఖ్యలో పాల్గొని చిత్రాలను తిలకించారు. పెద్దల నుండి అందిన ప్రశంసలకు చిన్నారులకు ఆనందం, వారి తల్లిదండ్రులకు సంతోషం, ఒక్కసారే అందాయి.. చిన్నారుల్లో ఇంత ప్రతిభ ఉందా అని చూసిన వారంతా అభినందించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రదర్శన... అనంతరం అకాడమీ డైరెక్టర్ డా మంజుల సాగంటి పాల్గొన్న ప్రతి ఒక్క చిన్నారి ఆర్టిస్టు ను కండువాతో సన్మానించి సర్టిఫికెట్, ట్రోఫీ, గోల్డ్ మెడల్ అందించి వారిలోని ప్రతిభను మరింత మెరుగు పరుచుకునేలా ప్రోత్సహించి చిన్నారులను ఆనందింపజేశారు.. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని, పిల్లల్లోని సృజనాత్మకత వెలికి తీసేలా చేసే ఇలాంటి వాటి వల్ల పిల్లల్లోని ఏకాగ్రత కూడా పెరుగుతుందని వీక్షకులు కొనియాడారు.. ప్రముఖ చిత్రకారుడు చిప్పకుర్తి శ్రీనివాస్, అకాడమీ సలహాదారుడు నిమ్మల శ్రీనివాస్, హరిప్రసాద్ రావు, హరిప్రియ, ఆర్టిస్ట్ శిరీష, దేవిక, జయశ్రీ, రఘుపతి, హేమలత, కవిత, మానస, సంజన, సాయి, వెన్నెల, వర్ష, షైనీ ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఈ సందర్భంగా మంజుల వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# అత్యాధునిక సదుపాయాలతో ప్రీతి కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం






**విజేత, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నగరంలోని సుచిత్ర సర్కిల్ పరిధిలోని కొంపల్లి ప్రాంతంలో ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్ తమ నాల్గవ శాఖగా 50 పడకల అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించింది. యూరాలజీ, నెఫ్రాలజీ ప్రత్యేక వైద్య సేవలందిస్తున్న ఈ కేంద్రం సుచిత్ర, కొంపల్లి, ఆల్వాల్, బొల్లారం తదితర ఉత్తర హైదరాబాద్ ప్రాంత ప్రజలకు ప్రత్యేక కిడ్నీ, మూత్రవ్యవస్థ వైద్య సేవలను అందించనుంది. ఈ సందర్భంగా ఆసుపత్రి డైరెక్టర్ డా. చంద్ర మోహన్ మాట్లాడుతూ తాజా తరం ఎస్ఎస్ఐ మంత్రా రోబోటిక్ సర్జరీ సిస్టమ్ 3.0తో పాటు కిడ్నీ రాళ్లు, ప్రోస్టేట్ చికిత్సకు ఉపయోగించే 160 వాట్స్ హోల్మియం లేజర్ సాంకేతికతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రెండు అత్యాధునిక సదుపాయాలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉండటం తెలుగు రాష్ట్రాల్లో అరుదైన విషయమని పేర్కొన్నారు. జీవనశైలి మార్పులు, మధుమేహం, రక్తపోటు కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని, తొందరగా గుర్తిస్తే కిడ్నీ వైఫల్యాన్ని నివారించవచ్చని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రూపా పుట్టా మాట్లాడుతూ తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావంతో త్వరగా కోలుకునే విధంగా మినిమల్లి ఇన్వేసివ్ మరియు రోబోటిక్ శస్త్రచికిత్సలపై ఆసుపత్రి ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఇప్పటికే కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్, కొండాపూర్ కేంద్రాల్లో సేవలందిస్తున్న ప్రీతి కిడ్నీ హాస్పిటల్స్, సుచిత్ర కేంద్రం ద్వారా ఉత్తర హైదరాబాద్ ప్రజలకు వైద్యసేవలు మరింత చేరువ అవుతాయని వెల్లడించారు. భవిష్యత్తులో కిడ్నీ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపి వివేకానంద గౌడ్, ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మంత్ రావు, కార్పొరేటర్ భారతసింహ రెడ్డి, సీనియర్ యూరాలజిస్టు డా. ఎం.ఎ. రావూఫ్, కిడ్నీ స్పెషలిస్టులు, డాక్టర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాయించాలి

## గాంధీభవన్ కు భారీగా తరలిన మున్నూరు కాపు ప్రతినిధులు.

## టీపీసీసీ చీఫ్ కు మున్నూరు కాపు కులస్తుల వినతి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ నగర తొలి మేయర్ ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి కేటాయించాలని మున్నూరు కాపు కులానికి చెందిన ప్రతినిధులు కోరారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున సోమవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ కు తరలి వెళ్లారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అందుబాటులో లేకపోవడంతో గాంధీభవన్ ఇంచార్జ్ టీపీసీసీ ఉపాధ్యక్షులు కుమార్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా లో సుమారు 4,50,000. మంది మున్నూరు కాపు ఓటర్లు ఉన్నారని గుర్తు చేశారు. గత 12 సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా లో మాకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా పోయిందని వినతి పత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఉందని ఈ సందర్భంగా ప్రతినిధులు వెల్లడించారు. పార్టీలకతీతంగా మున్నూరు కాపు సోదరులందరం, సోదరిమనులందరు ఏకమై మేము మీకు విన్నవించుకున్నది ఏమనగా మా జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ కి మీరు ఏదైనా గౌరవప్రదమైన పదవి ఇచ్చి మున్నూరు కాపుల అభ్యున్నతి కి నాంది పలకాలని మా మనవి అని వారు అన్నారు.సంజయ్ గతంలో మేయర్ గా పని చేశారని ,ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా నిజామాబాద్ కార్పొరేషన్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునే విధంగా పనిచేశారని స్పష్టం చేశారు..గతంలో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు ఇచ్చిన ప్రాతినిధ్యాన్ని ఎన్నటికీ మర్చిపోమని మున్నూరు కాపు సోదరసోదరిమనులం అందరికీ ఏకగ్రీవంగా కోరుకుంటున్నామన్నారు. మున్నూరు కాపు సోదరులు అందరం కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడతామని, మా అందరికీ నాయకత్వం వహిస్తున్న మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ కి కాంగ్రెస్ పార్టీలో కీలక పదవి అప్పగించి మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. నిజామాబాద్ జిల్లా నుండి గాంధీభవన్ కు తరలి వెళ్లిన వారిలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

# సీఎం కప్ రెండో ఎడిషన్ లో భాగంగా రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీలు ఘనంగా ముగిసాయి

## తుంబూరు సునీల్ రెడ్డి డి వై ఎస్ ఓ ఖమ్మం




**విజేత ఖమ్మం బ్యూరో :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఆర్చరీ, బాల్ బాడ్మింటన్ పోటీలు నిర్వహించడం జరిగింది. 5 రోజులపాటు జరిగిన ఈ యొక్క పోటీల్లో రాష్ట్రములో 33 జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు 200 మంది కోచ్ లు, మేనేజర్ లు, ఖమ్మం జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, స్టేడియం సిబ్బంది ఈ యొక్క క్రీడల్లో పాలుపంచుకున్నారు. ఖమ్మం బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారి సహకారంతో ఖమ్మం డి వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ యొక్క పోటీలు అట్ట హాసంగా ముగిసాయి. ఈ యొక్క పోటీలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 800 మంది క్రీడాకారులు, 200 మంది కోచ్ లు,మేనేజర్లు పాల్గొన్నారు. ఈ యొక్క పోటీలకు క్రీడాకారులకు వసతి కల్పించినటువంటి బ్లూమింగ్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ అశోక్ రెడ్డి కి , ప్రియదర్శిని కాలేజీ కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్ కి అలాగే టిఎన్జీవో ఫంక్షన్ హాల్ వారికీ, బీపీడ్ కాలేజీ వారికి ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి బాల్ బ్యాట్మెంటన్ పోటీల్లో బాలుర విభాగంలో కామారెడ్డి మొదటి బహుమతి, రంగారెడ్డి రెండో బహుమతి, మూడో బహుమతి కొమర భీమ్ ఆసిఫాబాద్, నాలుగవ బహుమతి సంగారెడ్డి, బాలికల విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి ఖమ్మం, మూడో బహుమతి నిజామాబాద్, నాలుగవ బహుమతి నల్గొండ విజేతలుగా నిలిచాయి. డబుల్స్ బాలుర విభాగంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ మొదటి బహుమతి, సంగారెడ్డి రెండో బహుమతి,మూడో బహుమతి నల్గొండ, నాలుగో బహుమతి రంగారెడ్డి, బాలికల డబుల్స్ విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండో బహుమతి వరంగల్, మూడో బహుమతి ఖమ్మం, నాలుగో బహుమతి కొమరం భీమ్ ఆసిఫాబాద్ విజేతలుగా నిలిచాయి. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధక్షులు వేజళ్ల సురేష్, కార్యదర్శి బొంతు శ్రీనివాసరావ్, సీనియర్ క్రీడాకారుడు ఎన్వి రమణ, స్కూల్ గేమ్ కార్యదర్శి వై రామారావు, క్రిస్టఫర్ బాబు, చీఫ్ రిఫరీ రామకృష్ణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, డివైఎస్ ఓ సిబ్బంది, ట్రైనీ వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, మెడికల్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది, వివిధ జిల్లాలనుంచి వచ్చినటువంటి కోచ్లు మేనేజర్లు, గ్రౌండ్ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగినది.

# ప్రాణాలు పోతున్నా స్పందించని ప్రభుత్వం

## పెన్షనర్ బకాయిలను తక్షణం చెల్లించాలి.

## ఎస్జిపిఏటి రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రబాబు

## రిలే నిరాహార దీక్షలు ప్రారంభం






**విజేత ఖమ్మంబ్యూరో :-** పెన్షనర్ల బకాయిలు చెల్లించక పోవడం, ఆరోగ్యపరమైన సమస్యల పరిష్కారానికి హెల్త్ కార్డులను జారీ చేయకపోవడం తదితర కారణాలతో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు ప్రాణాలు కోల్పోతున్నా ఈ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి) అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు అన్నారు. పెన్షన్ బకాయిలు రాక ఒక ఖమ్మం జిల్లాలోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. తొలి రోజు దీక్షల్లో 21 మంది పెన్షనర్లు దీక్షలో కూర్చోనగా పెద్ద సంఖ్యలో పెన్షనర్లు, వివిధ సంఘాల ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాజేంద్రబాబు మాట్లాడుతూ 2024 మార్చి మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిలు చెల్లించ లేదని ఇందులో కొందరికి పెన్షన్ సైతం రావడం లేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఆర్థిక ఇబ్బందులతో పెన్షనర్లు మనో వేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. పలుమార్లు వివిధ రూపాలలో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోయిందన్నారు. ఈ నెల 28న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రూ.20వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యానికి ముందే పెన్షన్ విధానం ప్రారంభమైందని దేశ చరిత్రలో పెన్షన్ బకాయిలు చెల్లించకుండా ఇంత కాలం ఏ ప్రభుత్వం లేదని రాజేంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వ్యాలిడేషన్ చట్టం పెన్షనర్ల ఉనికిని ప్రమాదంలోకి నెడుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షనర్లకు నగదు రహిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చిందని కానీ ఇంత వరకు ఆ దిశగా చర్యలు చేపట్టలేదని దీనితో సరైన వైద్య సాయం పొందలేక పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. మెడికల్ అలవెన్స్ పెంపుదల చేయాలని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న పెన్షనర్ హక్కులను కాపాడేవిధంగా చట్టాలు రూపొందించాలని రాజేంద్రబాబు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 25న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 398 ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, వెల్నెస్ సెంటర్లలో వసతులు కల్పించాలని, బకాయిలను ఏక మొత్తంగా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఆందోళనలు వివిధ రూపాల్లో కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి మేరీ ఏసుపాదం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గోపిచంద్,టిజివో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రి, తపస్ జిల్లా అధ్యక్షులు గంద్ర వెంకటరమణారెడ్డి, వివిధ సంఘాల నేతలు రామారావు, రామకోటేశ్వరరావు, మనోహర్రాజు సంఘీభావం తెలిపారు. 82 సంవత్సరాల విశ్రాంత మండల విద్యాదికారి దుగ్గినేని శ్రీనివాసరావు ఈ దీక్షలకు ప్రత్యేకంగా హాజరై సంఘీభావం తెలపటం అందరినీ ఆకర్షించింది.

**నేడు మహిళా పెన్షనర్ల దీక్ష :**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహిళా పెన్షనర్లు దీక్షల్లో పాల్గొననున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు తెలిపారు. రెండవ రోజు దీక్షలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలి

## నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లోనే కాకుండా భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆకాంక్షించారు. 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్- 2026 మెడల్స్ సాధించిన సిబ్బందికి సోమవారం నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మెడల్స్ అందజేస్తు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం, సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఫిబ్రవరి 16 నుండి 21 వరకు జరిగిన 4వ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ - 2026 లో నిజామాబాద్ పోలీస్ విభాగానికి చెందిన సిబ్బంది అద్భుత ప్రతిభ కనబరిచారన్నారు. వివిధ విభాగాలలో పాల్గొన్న సిబ్బంది 4 గోల్డ్ మెడల్స్, 7 సిల్వర్ మెడల్స్ , 9 బ్రోంజ్ మెడల్స్ సాధించారని తెలిపారు. పోలీస్ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా పోలీస్ శాఖకు పేరు తేవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీ.సీ.పీ (ఎ.ఆర్) రామచంద్రరావు, పథకాలు సాధించిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడూళ్ల బయ్యారం జెడ్పీ హైస్కూల్‌లో నేడు మెగా వైద్య శిబిరం




**విజేత,, పినపాక :** మౌరిటెక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధి లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు, మందులు అందజేస్తారని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ నాగయ్య పిలుపునిచ్చారు. వైద్య శిబిరం ఉదయం నుంచి ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని, పాల్గొనే వారు ముందుగానే హాజరై వివరాలునమోదు చేసుకోవాలని వారు సూచించారు.

# బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సీమ షెట్కార్

## బిచ్కుంద మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా: చైర్మన్




**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ గా సీమ శెట్కార్, వైస్ చైర్మన్ గా భాగ్యలక్ష్మి, పాలకవర్గం సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపాలిటీని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సహకారంతో నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల అభివృద్ధిలో ముందంజలో ఉంచుతానన్నారు. పాలకవర్గంతో చర్చించి పతివార్డులో సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరి సహాయ సహకారాలతో మున్సిపల్ ను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ హయ్యూమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వమే అండగా ఉంటుందన్న భరోసాను కల్పించడమే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నిరుపేదలకు ఈ పథకాలు ఆర్థికంగా ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకు ఈ పథకాలను అందజేస్తామని తెలిపారు. ప్రజలందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొట్లపల్లి లైన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన దశరథం



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి లైన్ ఇన్స్పెక్టర్ గా దశరథం సోమవారం విధుల్లో చేరారు. మొగుళ్ళపల్లి సెక్షన్ ఆఫీసులో ఇంచార్జ్ ఏఈ సంజయ్ ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ సబ్ ఇంజనీర్ వెంకటేష్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ భూపాలపల్లి రీజనల్ ప్రెసిడెంట్ రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుకర్, సెక్రెటరీ మచ్చ సత్యం, ఐ ఎన్ టి యు సి 327 డివిజనల్ సెక్రటరీ జక్కు రాజేందర్, ఓ అండ్ ఎం స్టాఫ్ మరియు ఆన్ మ్యాన్డ్ కార్మికులు పాల్గొన్నారు.

# కోనేటి లక్ష్మయ్య మృతి పట్ల ఎంపీ వద్దిరాజు,ఆకుల గాంధీ ల సంతాపం





**విజేత ఖమ్మం :-** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ గ్రానైట్ వ్యాపారవేత్త కోనేటి నారాయణ తండ్రి లక్ష్మయ్య ఆదివారం రాత్రి పరమపదించారు.ఆయన మృతి పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితర ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఖమ్మం బోనకల్ రోడ్డు శ్రీరామ్ హిల్స్ లోని నివాసంలో సోమవారం ఉదయం ఆకుల గాంధీ,బొమ్మిశెట్టి సత్యనారాయణ,ఆకుతోట రాజశేఖర్, పాల్వంచ ధర్మనాయుడు,బొమ్మిశెట్టి ఉపేందర్, జయప్రకాష్,ఆవుల రామానాయుడు,ఆకుల సురేష్ తదితరులు లక్ష్మయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.స్వర్గీయ లక్ష్మయ్య కుమారుడు నారాయణ,ఆయన కుటుంబ సభ్యులను గాంధీ తదితర ప్రముఖులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్యాన్స్ సర్టిఫికేట్ కోర్సు



**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజనగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం మహిళా సాధికార విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 15 రోజుల పాటు డ్యాన్స్ సర్టిఫికేట్ కోర్సు ప్రారంభమైంది. ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ సుధాకర్ నేతృత్వంలో శాస్త్రీయ, జానపద నృత్యాలలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కోర్సుకు 50 మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారని మహిళా సాధికారత విభాగం ఇన్చార్జ్ బి. రోజ మేరి తెలిపారు. ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డా. డి. లక్ష్మీనరసింహం, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# నేర్రపల్లికి రానున్న బిఎస్ఎన్ఎల్ టవర్

గ్రామంలో ప్రతి ఇంటికి బిఎస్ఎన్ఎల్ కనెక్షన్ ఇస్తామన్న బిఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్.



**విజేత, ఇబ్రహీంపట్నం:-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నేర్రపల్లి గ్రామంలో సోమవారం బిఎస్ఎన్ఎల్ కి సంబంధించిన జనరల్ మేనేజర్ శ్రీధర్, ఉప జనరల్ మేనేజర్ దినేష్, జితేందర్ సింగ్, సందర్శించడం జరిగింది. గ్రామ సర్పంచ్ గొడ్డెండ్ల హేమలత శ్రీహరి, ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి సమక్షంలో గ్రామానికి బిఎస్ఎన్ఎల్ టవర్ మంజూరు చేస్తామని, ప్రతి ఇంటికి బిఎస్ఎన్ఎల్ కనెక్షన్ ఇస్తామని, ప్రభుత్వ పాఠశాలకు మాత్రం బిఎస్ఎన్ఎల్ కనెక్షన్ ఉచితంగా ఇస్తామని పాలకవర్గము టవర్ కోసము భూమి చూపిస్తే సర్వే చేయించి గ్రామంలో సిగ్నల్ సమస్య లేకుండా బిఎస్ఎన్ఎల్ సేవలందిస్తామని జనరల్ మేనేజర్ తెలిపారు.

# ఆరెగూడ యువకుల 825 కి. మీ. తిరుమల పాదయాత్ర



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం మోసం గ్రామపంచాయతీ పరిధిలోని ఆరెగూడ గ్రామానికి చెందిన చౌదరి లక్ష్మణ్ (48), భీమన్ కార్ మంగాజీ (36) తమ కష్టాలు తీర్చిన వెంకటేశ్వర స్వామికి మొక్కు చెల్లించుకునేందుకు 825 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రగా తిరుమల తిరుపతి దేవస్థానంకు బయలుదేరారు. ఈ నెల 20న గ్రామంలోని పోచమ్మ, ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేసి ప్రయాణం ప్రారంభించారు. మొదటి రోజు ఈస్గామ్ శివమల్లన్న దేవాలయానికి చేరుకుని బస చేశారు. నాలుగు రోజుల్లో మంచిర్యాల వరకు చేరుకున్న వీరు, ప్రస్తుతం శ్రీరాంపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో విశ్రాంతి తీసుకుని తమ పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

# కాగజ్ నగర్ లో మురుగు నీటితో ప్రజల ఇక్కట్లు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన మురుగు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై ప్రవహిస్తున్న ఈ మురుగు నీరు దుర్వాసనతో పాటు అంటువ్యాధులకు కారణమవుతోంది. ప్రజలు అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, నాయకులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్య పట్టణ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

# రానున్న పదేళ్లలో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుంది

రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**రానున్న పదేళ్లలో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చాయని, ఎన్నికల తర్వాత రెండు పార్టీలు తీవ్ర వైరాగ్యంలోకి వెళ్లిపోయి ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయన్నారు. రాబోయే రెండెళ్లలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ పార్టీ నాయకులు ప్రగల్బాలు పలుకుతున్నారని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సైతం మున్సిపాలిటీలన్ని తమవేనని బీరాలు పలికారన్నారు. ఎన్నికల తర్వాత పూర్తిగా చతికిల బడ్డారని ఎద్దేవా చేశారు. అంతర్గత మిత్రులు కేసీఆర్, కేటీఆర్ లతో కలిసి వచ్చినప్పటికి బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రాలేదన్నారు. మత సామరస్యానికి చిహ్నంగా ఉన్న కామారెడ్డి లాంటి ప్రాంతాలలో చిచ్చురేపే ప్రయత్నానికి బీజేపీ తెర లేపిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నుంచి ప్రజలను ప్రక్క దోవ పట్టించడానికి పశ్చిమ బెంగాల్ తరహా అల్లర్లను కామారెడ్డిలో సృష్టించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కామారెడ్డి లో ఎమ్మెల్యే సవాల్ విసిరితే దానిని స్వీకరించి ఆధారాలు చూపించేందుకు కాంగ్రెస్ నాయకులు వెళ్లారన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు ఇరు వర్గాలను అదుపులో ఉంచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి అటు వైపుగా వెళ్తుంటే బీజేపీ నాయకులు ఆయన వాహనంపై దాడి చేశారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి భీమ్ గల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మానసిక స్థితిని కోల్పోయాడని మానాల ఎద్దేవా చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో నీళ్ల కోసం ఉద్యమం చేసిన మహిళలపై కేసులు పెట్టిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వైశాక్షి సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, జిల్లా ఫిషరీస్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సకినాల శివప్రసాద్, సాయి కిరణ్, కౌశిక్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాల నూతన భవన శంకుస్థాపన

జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు



**విజేత యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:-** మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా కొనసాగుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.సోమవారం మండలంలోని దాచారం గ్రామంలో రూ.10 లక్షల (ఎన్ ఆర్ ఈ జి ఎస్) నిధులతో చేపట్లనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ ,ఇందిరమ్మ క్యాంటీన్లకు ఓనర్లు చేయడంతో పాటు సోలార్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాల సబ్యులకు అప్పగించామన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కై ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డుతో పాటు మరో 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్వయంగా ప్రకటించారు. దాచారం నుండి పొడిచేడు వరకు బి టి రోడ్డు పనులు సైతం చేపడుతామని హామీ ఇచ్చారు దాచారం జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సామెల్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం, ఉపసర్పంచ్ భీమన బోయిన అయిలయ్య, వార్డు సభ్యులు, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, తహశీల్దార్ జ్యోతి, పంచాయతీ రాజ్ ఏ ఈ శివ, మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,పాఠశాల హెచ్ ఎం వెంకటేష్, స్థానికులు అయిలయ్య, బొనుగ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకుల రెడ్ల దాడిలో మరణించిన బేబీ మౌనిక ఆత్మకు శాంతి చేకూర్చాలని కొవ్వొత్తులతో ర్యాలీ



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపల్లి గ్రామంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛందంగా శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో రజక సోదరులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనలో రెండు నెలల శిశువు మృతిపై గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతి మరియు ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం, న్యాయం మరియు మానవత్వ పరిరక్షణ కోసం నిర్వహించిన ఈ శాంతియుత నిరసన కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. కార్యక్రమంలో భాగంగా బాధితులకు సంఘీభావం తెలుపుతూ ప్రతీకాత్మకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించరు.

# ఇందిరమ్మ ఇళ్లకు 'అటవీ' అడ్డంకి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం కొత్త సరసాలలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని అటవీ శాఖ అధికారులు అడ్డుకోవడంపై బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. 50 ఏళ్లుగా అక్కడే నివసిస్తున్నా, ఇప్పుడు శంకుస్థాపన చేయనివ్వడం లేదని సోమవారం కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. అధికారులు ముగ్గు వేయనివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేసి, ఇళ్ల నిర్మాణానికి అనుమతించాలని బాధితులు వేడుకున్నారు.

# వరి పొలాలను పరిశీలించిన కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త

డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు



**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండలం లోని ఉల్లంపల్లి గ్రామంలో ఏ.డి.ఏ ఎన్.శ్రీధర్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు వరి పంట పిలక దశలో మోగి పురుగు,కొంత అగ్గి ఆశించినట్లు గమనించారు.మోగి పురుగు నివారణ కి గాను 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ లేదా 0.6 మి.లీ.ఐసో సైక్లో సిరమ్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి అని సూచించారు.అదే విధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో,వరిలో అగ్గి తెగులు ఆశించుటకు అనుకూలంగా ఉన్నందున వీటి లక్షణాలు గమనించినట్లైతే నివారణకు1.5 మి.లీ. ఐసోప్రోథయోలేన్ (లేదా) 0.4 గ్రా. ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ తో పాటు టెబుకొనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా చివరి దఫా ఎరువులు చల్లుకునేపుడు యూరియా తో పాటు ఎకరాకి 30 కిలోల పొటాష్ వేసుకోవాలి అని సూచించారు. అదే విధంగా కొన్ని చోట్ల ఆకులపై తుప్పు రంగు మచ్చలు ఏర్పడి మొక్క పెరుగుదల లోపించినపుడు జింక్ పోషక లోపం గా గుర్తించి లీటర్ నీటికి 2 గ్రాముల చొప్పున వారం రోజుల వ్యవధి లో రెండు సార్లు పిచికారి చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే.వి.కే శాస్త్రవేత్త విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి అంజలి,రైతు సోదరులు పాల్గొన్నారు.

# అంగడి బజార్ రోడ్డును..

ప్రభుత్వ స్కూల్ వరకు సీసీ రోడ్డు వేయాలి



**విజేత యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :-** మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ లో వేస్తున్న సీసీ రోడ్డును ప్రభుత్వ ప్రాథమిక స్కూల్ (చిన్న స్కూల్) వరకు వేయాలని అక్కడి ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం వేస్తున్న సీసీ రోడ్డు మున్సిపల్ మంచి నీటి సంప్ (అవిశెట్టి ముత్యాలు ఇంటి వరకు) వరకు వేసి గతంలో వదిలేసిన ముత్యాలమ్మ గుడి (వడ్డెర కాలనీ) రోడ్డుకు లింక్ చేస్తున్నారు. చిన్న స్కూల్ అవతలి వరకు నివాస గృహాలు ఉన్నాయని, చిన్న స్కూల్ ఎదురు గల్లీ సీసీ రోడ్డు మెయిన్ రోడ్డుకు కలపాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్, అధికారులు స్పందించి సీసీ రోడ్డును చిన్న స్కూల్ (బందయ్య సార్ ఇంటి వరకు) వరకైనా (సుమారు 50 ఫీట్ల వరకు) పొడిగించి సీసీ రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వెంకట్రావు పల్లె, గొల్లపల్లి గ్రామాలలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ఎన్నిక



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని వెంకట్రావు పల్లె, గొల్లపల్లి గ్రామ అంగన్వాడి సెంటర్ లలో ఆరోగ్య లక్ష్మి కమిటీ ( ఏ ఎల్ ఎం ఎస్ సి) తీర్మానం కోసం సమావేశం ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఇందులో వెంకట్రావు పల్లెకు సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి చైర్మెన్ గా, గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి ని చైర్ పర్సన్ గా 11 మందితో కమిటీ ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా చల్ల నవీన్ రెడ్డి, రడం లక్ష్మీ మాట్లాడుతూ గర్భం దాల్చగానే గర్భిణీ పోషక ఆహారాలతో కూడిన ఒక్క పూట సంపూర్ణ భోజనం తీసుకుంటే తల్లి బిడ్డ క్షమంగా ఉంటారని అందువలనే ఈ ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇది సమర్థవంతంగా చెయ్యటం కోసం కమిటీ మొక్క సలహాలు సూచనలు ఉంటాయి. ప్రతి నెల ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం ఉంటాయని తప్పకుండా అంగన్ బడికి గర్భిణీ స్త్రీలు, బాలింతలు వచ్చి అన్నం తిని వెళ్లాలని అలాగే 3 నుండి 6 సం"ల పిల్లలు ప్రవేట్ పాఠశాలలకు వెళ్తున్నారు, ఆ పిల్లలను మన అంగన్వాడికి వచ్చేలా చూసుకోవాల్సిన బాధ్యత మనం తీసుకోవాలని అన్ని సౌకర్యాలతో కూడిన బెనిఫిట్స్ అందుతాయి, పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతుందని, తప్పకుండా పిల్లలను అంగన్వాడికి పంపించాలని కమిటీ తీర్మానం చెయ్యటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డి.దేవకీ, అంగన్వాడి టీచర్స్ చల్ల వాణి, మీసాల సుగుణ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక , సతీష్ ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మోత్కూరు మున్సిపాలిటీ పాలకవర్గానికి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**విజేత యాదాద్రి భువనగిరి జిల్లా,ప్రతినిధి :-** మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందిన కొత్త ఛైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ లకు శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో వార్డు కౌన్సిలర్లకు శాల్వతో సన్మానం చేశారు.

# రానున్న పదేళ్లలో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుంది

## రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రానున్న పదేళ్లలో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని రాష్ట్ర సహకార యునియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ కు షాక్ ఇచ్చాయని, ఎన్నికల తర్వాత రెండు పార్టీలు తీవ్ర వైరాగ్యంలోకి వెళ్లిపోయి ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయన్నారు. రాబోయే రెండేళ్లలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ పార్టీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సైతం మున్సిపాలిటీలన్ని తమవేనని బీరాలు పలికారన్నారు. ఎన్నికల తర్వాత పూర్తిగా చతికిల బడ్డారని ఎద్దేవా చేశారు. అంతర్గత మిత్రులు కేసీఆర్, కేటీఆర్ లతో కలిసి వచ్చినప్పటికి బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రాలేదన్నారు. మత సామరస్యానికి చిహ్నంగా ఉన్న కామారెడ్డి లాంటి ప్రాంతాలలో చిచ్చురేపే ప్రయత్నానికి బీజేపీ తెర లేపిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల నుంచి ప్రజలను ప్రక్క దోవ పట్టించడానికి పశ్చిమ బెంగాల్ తరహా అల్లర్లను కామారెడ్డిలో సృష్టించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కామారెడ్డి లో ఎమ్మెల్యే సవాల్ విసిరితే దానిని స్వీకరించి ఆధారాలు చూపించేందుకు కాంగ్రెస్ నాయకులు వెళ్లారన్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు పోలీసులు ఇరు వర్గాలను అదుపులో ఉంచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గిరెడ్డి మహేందర్ రెడ్డి అటు వైపుగా వెళుంటే బీజేపీ నాయకులు ఆయన వాహనంపై దాడి చేశారన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి భీమ్ గల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో మానసిక స్థితిని కోల్పోయాడని మానాల ఎద్దేవా చేశారు. బాల్కొండ నియోజకవర్గంలో నీళ్ల కోసం ఉద్యమం చేసిన మహిళలపై కేసులు పెట్టిన నీచమైన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, రాష్ట్ర ఎన్ఎస్ యూఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు వైశాక్షి సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, జిల్లా ఫిషరీస్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సకినాల శివప్రసాద్, సాయి కిరణ్, కౌశిక్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



మహిళా సంఘాల నూతన భవన శంకుస్థాపన

జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

**విజేత యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి:-** మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా కొనసాగుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.సోమవారం మండలంలోని దాచారం గ్రామంలో రూ.10 లక్షల (ఎన్ ఆర్ ఈ జి ఎస్) నిధులతో చేపట్లనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ ,ఇందిరమ్మ క్యాంటీన్లకు ఓనర్లు చేయడంతో పాటు సోలార్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కై ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డుతో పాటు మరో 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్వయంగా ప్రకటించారు. దాచారం నుండి పొడిచేడు వరకు బి టి రోడ్డు పనులు సైతం చేపడుతామని హామీ ఇచ్చారు దాచారం జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సామెల్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం, ఉపసర్పంచ్ భీమన బోయిన అయిలయ్య, వార్డు సభ్యులు, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, తహశీల్దార్ జ్యోతి, పంచాయతీ రాజ్ ఏ ఈ శివ, మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,పాఠశాల హెచ్ ఎం వెంకటేష్, స్థానికులు అయిలయ్య, బొనుగ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

## రజక సంఘం నాయకులు పాపొల్ల రాజు



**విజేత గజ్వేల్ :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో రజకులపై జరిగిన దాడిని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కూక్ మండల రజక సంఘం సీనియర్ నాయకులు పాపొల్ల రాజు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర జాతరలో రజక కుటుంబాన్ని గుడిలోకి రావద్దంటూ దాడి చేసిన ఘటనలో పసికందును చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి డెబ్బై తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి భారతదేశంలో కులవ్యక్షత కొనసాగుతోంది ఇప్పటికీ కులం దురాహంకారంతోటే రెండు నెలల పసికందును కాలితో చంపిన రెడ్డిలను అరెస్టు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిల ప్రభుత్వమని స్పష్టం అవుతుందని అన్నారు. గుడిలోకి రానివ్వకుండా అడ్డుకొని దాడి చేసిన వారి పైన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళితే పోలీసు యంత్రాంగం రెడ్డిల పక్షాన నిలబడి కంప్లైంట్ తీసుకోవడానికి నిరాకరించి అత్యా నేరం మోపకుండా చనిపోయిన తర్వాత కూడా అటెంప్ట్ మర్డర్ అని ఎఫ్ఆర్ లో నమోదు చేయడం పోలీసుల నిర్లక్ష్యం ధోరణి కనబడుతుంది అన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ ఘటనకు కారణమైన ప్రతి ఒక్కరిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

# కమలాపూర్ లో ముగిసిన కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్





ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి

**విజేత, కమలాపూర్ :** కమలాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు ఫైనల్ మ్యాచ్ ఆసక్తికరంగా డార్క్ స్క్వాడ్ జట్టు మరియు లేవన్ స్టార్స్ జట్టుకు మధ్య అత్యంత పోటాపోటీ గా జరిగిన పోరులో లేవన్ స్టార్స్ జట్టు విజేతగా నిలిచింది. కేపీఎల్ కమలాపూర్ క్రికెట్ లీగ్ ఫైనల్ మ్యాచ్ లో ఎలెవన్ స్టార్స్ జట్టు డార్క్ స్క్వాడ్ జట్టుపై ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి మొట్టమొదటి కేపీఎల్ ట్రోఫీని అందుకోవడం జరిగింది.కమలాపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా మౌటం నిరంజన్, మరియు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా చొప్పరి అరుణ్ ట్రోఫీని అందుకున్నారు. కమలాపూర్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ స్పాన్సర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి చేతుల మీదుగా ఫైనల్లో గెలిచిన లెవెన్ ఎలెవన్ స్టార్స్ జట్టుకు ట్రోఫీని అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి, కమలాపూర్ మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్,పెరుమండ్ల పరశురాములు, కమలాపూర్ సమ్మక్క కమిటీ చైర్మన్ చేరాల రోహిత్, వార్డు మెంబర్లు గంధసిరి అనిల్, మౌటం నాగరాజు, మార్క అశోక్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి



జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, డిపిఆర్వో బాలేశ్వరికి వినతి పత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ







**విజేత మహేశ్వరం :** వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి రెట్టింపు కార్డులు ఇస్తామని ఉన్నవాటిలో కోతలు జీవో 252ని సవరించాలి ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామక ప్రక్రియను నిలిపి వేయాలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలను ఉధృతం చేస్తాం జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి కి వినతి అందజేత టిడబ్ల్యూజెఎఫ్ రంగా రెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా జిల్లా నలుమూలల నుంచి బారి సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, డెస్క్ జర్నలిస్ట్ లకు , వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు హాజరైయారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేడు ఉన్నవాటిలో ఎందుకు కోతలు విధిస్తుదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టులను ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటూ కొత్త జీవోలు తీసుకొచ్చి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ జర్నలిస్టులను ఏరి వేత పేరుతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం మున్సిపాలిటీ మండలలో పనిచేసే జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేసే వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జీఓ 252 సవరించాకే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. గణేష్, యం. సైదులు జిల్లా కలెక్టర్, డీపీఆర్వో లను డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టులు నష్ట పోతున్నార న్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కోతలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పనిచేసే జర్నలిస్టు అక్రిడేషన్ కార్డులు తప్ప మరి ఏవి కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను సైతం ఇవ్వకుండా ఏండ్ల పాటు పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానాల పాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మరోసారి వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డు లు వచ్చేలా జీవో ను సవరించిన తర్వాతే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని లేదంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం

**డిఆర్ఓ, డీపీఆర్వో లకు వినతిపత్రం అందజేశారు.**

జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఎండి కాజా పాషా, జిల్లా డెస్క్ జర్నలిస్ట్ లు సంఘం రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, రాజేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, సుదర్శన్, మణి, నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతి, అంజి, శ్రీశేలం, శ్రీనివాస్, శివ, నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పల్లటి జగన్, రాఘవేందర్ గౌడ్, శంకర్, సురేందర్, నర్సింహా, భూచ్చన్న, భగవంతు, తడక నరసింహా, దానప్ప గారి చంద్రశేఖర్, నాగేష్, రాజేశ్వరి, జర్నలిస్ట్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం!

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లి గ్రామపంచాయతీ కి చెందిన వడ్ల అశోక్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పిఎసిఎస్ తాజా మాజీ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీకాంతారావు, నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, పోతారం సర్పంచ్ మహేందర్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ వేడుకకు ప్రజాప్రతినిధుల హాజరు

## ఘనంగా కార్యక్రమం నిర్వహణ





**విజేత పిట్లం :** నూతన గృహప్రవేశ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండలం ఎల్లుపెట్ గ్రామంలో కుమ్మరి బాలయ్య లలిత నూతన గృహప్రవేశ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు కుమ్మరి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై గృహ యజమానులను అభినందించారు. అంగన్వాడి టీచర్ కుమార్ రాధా కుటుంబ సభ్యులు మరియు ఇతర బంధుమిత్రులు కార్యక్రమంలో పాల్గొని నూతన గృహంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇంటి యజమానులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.


# పిట్లంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనే భరోసాను కల్పించడమే ఈ పథకాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, పిట్లం గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ ఉప సర్పంచ్ అవేజ్ స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో అన్నదాతకు తీవ్ర నష్టం... కల్లాల్లో తడిసిన పసుపు,చేలలో నేలకొరిగిన మొక్కజొన్న పంట.





**విజేత మామడ:** రోజంతా నిలకడగా,ప్రశాంతంగా ఉన్న వాతావరం సాయంత్ర సమయం లో ఆకస్మాత్తుగా మారి మొదలు గాలి దుమారం భారీ వర్షం తో పాటుగా పలుచోట్ల రాళ్ళ వానతో విరుచుకుపడింది. అకాల వర్షం పసుపు, మొక్కజొన్న పంటలు సాగుచేసిన రైతులను నిలువునా ముంచింది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. కుండపోత వర్షానికి మండలంలోని చాలా గ్రామాల్లో చేతికొచ్చి కల్లాల్లో ఆరబెట్టిన పసుపు తడిసి ముద్దయ్యింది.వర్ష బీభత్సానికి మొక్క జొన్న పంట నేలకొరిగింది. ప్రధానవాణిజ్య పంట పసుపు రైతుకు తీరని నష్టమే జరిగింది.తడిసిన ధాన్యానికి మద్దతుధర లేకుండా పోతుందేమోనని ఆందోళన చెందుతూ కన్నీటి పర్యంతమౌతున్నారు.

# అనుమతులు లేకుండా భారీ వ్యాపార సముదాయ నిర్మాణం

చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు

నిబంధనలు సమాన్యులకేనా బాడాబాబులకు వర్తించదా.?

తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు







**విజేత రాజేంద్రనగర్ :** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని డైరీ ఫామ్ సమీపంలోని పీవీ నర్సింహా రావు పిల్లర్ నంబర్, 208 వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి తన వ్యాపారం కోసం భారీ షెడ్డు నిర్మిస్తున్నాడు. దీనికి అత్తాపూర్ సర్కిల్ కార్యాలయం నుండి ఎలాంటి అనుమతులు లేవని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇంత పేద్ద నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్మాణం పై పలు మార్లు ఫిర్యాధులు చేయడం జరిగిందని పత్రికల్లో కూడా వార్త కథనాలు కూడా ప్రచురితం అయ్యాయని అయిన కూడా అధికారుల్లో చీమ కుట్టినట్టు కూడా చలనం లేదని అంటున్నారు. ప్రభుత్వ నిబంధనలు కేవలం పేదలకు మాత్రమేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు కాగితాలకు మాత్రమే పరిమితం అవుతాయా..? బడా బాబులకు వర్తించవా అని ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం బడా బాబులకు మరో న్యాయమా,ఇది ఏ చట్టంలో రాసి ఉందని ప్రజలు అధికారులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణాన్ని నిలిపివేసి బాధ్యులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎం జె పి పాఠశాలకుస్వచ్ఛ హరిత్ విద్యాలయ పురస్కారం



**విజేత, గణపురం :** గణపురం ఎం జె పి బాలికల పాఠశాల కుస్వచ్ఛ ఈవమ్ హరిత విద్యాలయ రేటింగ్‌లో భాగంగా ప్రతిష్టాత్మకమైన "స్వచ్ఛ హరిత్ విద్యాలయ పురస్కార్" లభించింది. ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎ ,స్వప్న జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా స్వీకరించారు. పాఠశాలలో పరిశుభ్రత, హరిత వాతావరణం సృష్టించడం, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేయడం వంటి అంశాల ఆధారంగా ఈ గౌరవం దక్కింది. ఈ విజయానికి బీసీ వెల్ఫేర్ సెక్రటరీ సైదులు నిరంతర పర్యవేక్షణతో పాటు, వరంగల్ ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి రాజకుమార్ సమర్థమైన మార్గదర్శకత్వం, కృషి ముఖ్య కారణమని పాఠశాల వర్గాలు పేర్కొన్నారు. పాఠశాలకు ఈ పురస్కారం దక్కడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## పంట పొలాల్లో దర్జాగా ఇటుక బట్టీలు

పర్యావరణానికి ముప్పుగా మారిన వైనం

అనుమతులకు విరుద్ధంగా నడుస్తున్న ఇటుక బట్టీలు

ప్రేక్షక పాత్రలో మండల అధికారులు

తక్షణమే చర్యలు తీసుకోవాలంటున్న ఆయా గ్రామాల ప్రజలు





**విజేత రాజేంద్రనగర్ :** శంషాబాద్ మండలంలోని సుల్తాన్ పల్లి, కాచారం గ్రామంలోని పంట పొలాల మధ్య అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీలు రైతులకు, పర్యావరణానికి పెద్ద ముప్పుగా మారాయి. వ్యవసాయ భూములను చట్టవిరుద్ధంగా తవ్వి మట్టి తీయడం, అనుమతులు లేకుండా బట్టీలు ఏర్పాటు చేయడం, కాలుష్య నియంత్రణ నిబంధనలను బేఖాతరు చేయడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ ఎగిసే పొగతో గాలి కాలుష్యం పెరిగి,గ్రామాల్లో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయని,పొలాల్లోని సారవంతమైన మట్టిని తవ్వడం వల్ల భూమి నాశనమవుతోందని,భవిష్యత్‌లో పంట దిగుబడులు పడిపోవచ్చని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు పొందకుండా,సుమారు 70 ఎకరాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు నడుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరగడం, రాత్రివేళల్లో లారీలు ట్రాక్టర్ల ద్వారా రవాణా సాగించడం అధికారుల నిర్లక్ష్యాన్ని బయటపెడుతోందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఆయా శాఖలు మండల అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం ప్రజల్లో అసంతృప్తిని రేకెత్తిస్తోంది.చట్టాల అమలు విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్న వారిపై ఉన్నాతాదికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ భూములను కాపాడాలంటే తక్షణమే అక్రమ ఇటుక బట్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాలుష్య నియంత్రణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# 108 అంబులెన్స్ లో అకస్మిత అతనికి చేసిన మేనేజర్ జాన్ షాహిద్








**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ లో ఆకస్మిక తనిఖీ రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్, మండల కేంద్రంలో 108 అధికారులు తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా ఉద్యోగులకు సూచన చేస్తూతక్షణమే చేరుకోవాలి, మెడికల్ సాయం అందించాలని రోగుల పట్ల మర్యాదగా కలిగి ప్రవర్తించాలని రంగారెడ్డి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్ ఉద్యోగులకు సూచించారు,ఎమర్జెన్సీ మెడిసిన్ రోగికి ఎలా ఇస్తున్నారు అందుబాటులో ఉన్నాయా లేవా తర్వాత పరికరాలు పనితీరు ఎలా ఉంది అవి పని చేస్తున్నాయా లేదా వాటిని రోజువారి పర్యవేక్షిస్తున్నారా అని జిల్లా కోఆర్డినేటర్ రాజబాబు అడిగి తెలుసుకున్నారు ఇందులో మహేశ్వరం మండల ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ భూపతి, పైలట్ బాలకృష్ణ పాల్గొన్నారు,

## ఘటకేసర్ సర్కిల్‌లో స్పెషల్ డ్రైవ్

అబాండన్డ్ వాహనాల తొలగింపు..

డిప్యూటీ కమిషనర్ ఏ వాణి రెడ్డి..





**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఘటకేసర్ సర్కిల్‌లో రహదారులపై నిర్లక్ష్యంగా విడిచిపెట్టబడిన, పనికిరాని మరియు వినియోగంలో లేని వాహనాల వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడం, పారిశుధ్య సమస్యలు ఏర్పడటం, ప్రజలకు అసౌకర్యం కలగడం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది.ఈ డ్రైవ్‌లో భాగంగా వివిధ కాలనీలు, ప్రధాన రహదారులు మరియు అంతర్గత వీధుల్లో దీర్ఘకాలంగా నిల్వ ఉన్న అబాండన్డ్ వాహనాలను గుర్తించి వాటిని లిఫ్టింగ్ చేసి సంబంధిత యార్డుకు తరలించడం జరిగింది.రహదారులపై పనికిరాని వాహనాలను విడిచి పెట్టవద్దని, ఇటువంటి వాహనాలను స్వయంగా తొలగించని యజమానులపై జరిమానాలు విధించబడతాయని అధికారులు హెచ్చరించారు.ప్రజలు తమ వాహనాలను రహదారులపై నిర్లక్ష్యంగా వదిలివేసిన, వినియోగంలో లేని వాహనాలను తొలగించి పట్టణ శుభ్రత మరియు ట్రాఫిక్ సౌకర్యానికి సహకరించాలని డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు





**విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్‌పల్లిలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు కలిసి కేక్ కట్ చేసి, శాలువాతో సన్మానించి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## వచ్చే ఎంపీటీసీ/ జడ్పీటీసీ ఎన్నికలకు సన్నద్ధం

ప్రచార రథాలను ప్రారంభించి గ్రామాల అభివృద్ధి – సంక్షేమం కాంగ్రెస్ తోనే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**విజేత మహేశ్వరం :** వచ్చే ఎంపీటీసీ / జడ్పీటీసీ / జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధం కావాలని కాంగ్రెస్ శ్రేణులకు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,పిలుపునిచ్చారు. తుక్కుగూడ కార్యాలయంలో ప్రచార రథాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... సర్పంచ్, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడు గుర్రాల్లా పరుగెడుతున్నాయని కొనియాడారు.భవిష్యత్తులో జరిగే ఎంపీటీసీ /జడ్పీటీసీ / జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం... ప్రచార రథాలను మహేశ్వరం / కందుకూరు మండలాలకు పంపారు.ఈ సందర్భంగా ప్రచార కమిటీ కో – ఆర్డినేటర్స్ ను నియమించార మహేశ్వరం మండలం: రాజు నాయక్, శివ నర్కుడ, రాఘవేందర్ రెడ్డి

**కందుకూరు మండలం:**

సరికొండ మల్లేష్, విష్ణువర్ధన్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, గాదె కుమార్, ను కో – ఆర్డినేటర్స్ గా నియమించారు.

# నాగర్ కర్నూల్ కుమ్మెర మల్లన్న జాతరలో అమానుషం

రెండు నెలల చిన్నారిని కాలంతో తన్నిన దుర్మార్గు

తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి







**విజేత మహేశ్వరం :** కొమ్మెర మల్లన్న జాతరలో అమానుష్యం కుటుంబంపై దాడి చేసి, రెండు నెలల చిన్నారిని కాలుతో తన్ని ప్రాణాన్ని బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీకి చెందిన నిర్వాహకులు బాధితులు ఫిర్యాదు చేయడానికి వెళ్తే, నిందితులు కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర కుల వ్యక్తులని కంప్లైంట్ తీసుకోని పోలీసులు తక్కువ జాతి వారని బీసీ కుటుంబాన్ని గుడిలోకి అనుమతించని నిర్వాహకులు ప్రశ్నించగా కుటుంబంపై దాడి చేసిన సర్పంచ్, నిర్వాహకులు.. దాడిలో రెండు నెలల చిన్నారి మృతి,నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో అమానుష ఘటన మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకొని దాడి చేసిన నిర్వాహకులు తుకారాం రెడ్డి, ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి కన్నిరెడ్డి, కుఫేందర్ రెడ్డి, మరికొందరు దేవుడి దర్శనం చేసుకోకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించినందుకు చాకలి చంద్రకళను, ఆమె కొడుకు గణేష్‌ను, కోడలిని, కూతురిని బూతులు తిడుతూ దారుణంగా కొట్టిన అగ్ర కుల నిర్వాహకులు రెండు నెలల చిన్నారి మోహం చూసైన తమను వదిలేయమని వేడుకోగా.. చిన్నారిని కాలుతో తన్నిన దుర్మార్గులు తీవ్ర అస్వస్థతతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి నిర్వాహకులపై ఫిర్యాదు చేయడానికి వెళ్తే, తిరిగి బాధితులనే బెదిరించిన నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ పోలీసులు కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర కుల వ్యక్తులని పోలీసులు ఫిర్యాదు తీసుకోవడం లేదని, తమకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని బాధితుల ఆవేదన..! బాధితుల వివరాలు సాకలి గణేష్ గ్రామం కుమ్మెర జిల్లా నాగర్ కర్నూల్ 9100391898

## వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా.. పిల్లలు, వృద్ధులు గర్భిణులు జాగ్రత్త



ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు తదితర లక్షణాలతో జనం ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్‌లో ఈ లక్షణాలతో కూడిన రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. అయితే వర్షాకాలంలో ఏర్పడే వాతావరణ మార్పుల కారణంగానే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా హెచ్3ఎన్2 ఉపరకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా%%. పంజా విసురుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో సతమతమవుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది ఇన్‌ఫ్లూయెంజా బాధితులే. ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. వర్షాకాలంలో దీనిప్రభావం అధికంగా ఉంటుంది. అయితే ఈ ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలేంటి, ఇది రావడానికి గల కారణాలు, దీనికి అందుబాటులో ఉన్నచికిత్స, వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.సాధారణంగా వర్షాకాలంలో గాలిలో తేమ శాతం అధికంగా ఉంటుంది. దీని వల్ల వాతావరణంలోని వైరస్‌లు చురుకుగా మారి గాలిలో తేలుతుంటాయి. శ్వాస తీసుకున్నప్పుడు ఇన్‌ఫ్లూయెంజా, ఇతర వైరస్‌లు సులభంగా మన శరీరంలోకి ప్రవేశించి ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆయా వైరస్‌లతో కూడిన జ్వరాలు, జబ్బులు వస్తాయి. ఇన్‌ఫెక్టెడ్ రోగి తుమ్మినప్పుడు గాని, దగ్గినప్పుడు గాని ఆ వ్యక్తి నోటి తుంపర్ల నుంచి వచ్చే వైరస్ ఎక్కువ దూరం వ్యాప్తి చెందుతుంది. దీంతో ఒకరి నుంచి మరొక్కరికి సులభంగా ఈ వైరస్ వ్యాపిస్తుంది. దీంతో ఒక ఇంట్లో వైరల్ ఫీవర్స్ వచ్చాయంటే వెంట వెంటనే పొరుగిళ్లలోని వారికి కూడా అంటుకునే అవకాశం ఉంటుంది.

### సర్వసాధారణం

డెంగ్యూ, చికున్‌గున్యా వంటి విష జ్వరాలతో పోల్చితే ఇన్‌ఫ్లూయెంజా పెద్ద ప్రమాదకరం కాదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఇది ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. ఇన్‌ఫ్లూయెంజా అనేది కరోనా తరహాలోనే అంటు వ్యాధి. ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది. సాధారణంగా రెండు రకాల ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు సీజనల్‌గా ప్రభావం చూపుతుంటాయి. అంటే వర్షాకాలం, శీతాకాలంలో ఎ, బి అనే రకానికి చెందిన ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌లు జనంపై ప్రభావం చూపుతాయి.ఎ–రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది వర్షాకాలం, చలికాలంలో ఎక్కువగా ప్రభావం చూపుతుంది. ఈ ఫ్లూ సోకిన వారిలో జలుబు, దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు కనిపిస్తాయి.బి–రకం ఇన్‌ఫ్లూయెంజా: ఇది కూడా చల్లటి వాతావరణంలో అంటే వానాకాలం, చలికాలంలోనే ప్రభావం చూపుతుంది. దీని లక్షణాలు కూడా దాదాపు ఎ–రకం ఇన్‌ఫ్లూయెంజా లక్షణాలనే పోలి ఉంటుంది. సాధారణంగా వర్షాకాలంలో ఎ, బి రకం ఫ్లూలే అధికంగా వస్తుంటాయి.

### పిల్లలు.. వృద్ధులపై ఎక్కువ ప్రభావం..

సాధారణంగా ఇన్‌ఫ్లూయెంజా అనేది ఎవరికైనా వచ్చిపోతుంది. కానీ, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో మాత్రం ఇది తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువ. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు, షుగర్, టీబీ, హెచ్ఐవీ, టీబీ, ఆస్తమా, లంగ్ ఇన్‌ఫెక్షన్ తదితర దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రమాదకరంగా మారే అవకాశాలు ఉంటాయి. సింప్టమ్యాటిక్ ట్రీట్‌మెంట్‌తోనే తగ్గినప్పటికీ సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే వైరస్ అనేది గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీలు వంటి అవయవాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా ప్రధాన అవయవాలు దెబ్బతిని ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. అందుకని సీజన్‌లలో వచ్చే జ్వరాలను ముఖ్యంగా ఇన్‌ఫ్లూయెంజా లాంటి జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చికిత్స తీసుకోవడం శ్రేయస్కరం. న్యుమోనియా ముప్పు.. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణులు ఈ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇన్‌ఫ్లూయెంజా వల్ల న్యుమోనియా ఎటాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# సీతాఫలాలను అసలు ఎవరు తినకూడదు, వీటిని తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



సీజనల్ పండ్లు అంటే సహజంగానే చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. మనకు ఏడాదిలో వచ్చే ఆయా సీజన్లలో పలు రకాల పండ్లు లభిస్తుంటాయి. వాటిని తింటే ఎన్నో పోషకాలను, ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇక అలాంటి పండ్లలో సీతాఫలాలు కూడా ఒకటి. ఇవి ఈ సీజన్‌లో అధికంగా లభిస్తుంటాయి. వీటిని చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి ఎంతో తియ్యగా అద్భుతమైన రుచిని కలిగి ఉంటాయి. సీతాఫలాల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్, కారెనోయిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా ఉంటాయి. సీతాఫలాల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఇన్‌ఫెక్షన్లతోపాటు దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి.

### మలబద్దకానికి చెక్..

సీతాఫలాల్లో లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు ఉంటాయి. ఇవి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. డిజిటల్ తెరలను చూడడం వల్ల కళ్లపై పడే నీలి కిరణాల ప్రభావం తగ్గుతుంది. అలాగే సూర్యుని నుంచి విడుదలయ్యే అతినీలలోహిత కిరణాల బారి నుంచి కూడా కళ్లకు రక్షణ లభిస్తుంది. దీంతో కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అదేవిధంగా వృద్ధాప్యంలో కళ్లలో శుక్లాలు ఏర్పడకుండా ఉంటాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో చర్మం కాంతివంతంగా మారి యవ్వనంగా కనిపిస్తుంది. సీతాఫలాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

### బీపీ తగ్గేందుకు..

ఈ పండ్లలో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. శరీరంలోని ద్రవాలను సమతుల్యంలో ఉంచుతాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. బీపీ తగ్గుతుంది. కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. సీతాఫలాల్లో అనేక బి కాంప్లెక్స్ విటమిన్లు ఉంటాయి. ఇవి నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మెదడు యాక్టివ్‌గా, ఉత్సాహంగా పనిచేసేలా చేస్తాయి. దీని వల్ల మూడ్ మారుతుంది. ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ తగ్గుతాయి. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లను తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. దీని వల్ల యాక్టివ్‌గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి.

### ఎవరు తినకూడదు..?


సీతాఫలాలను 100 గ్రాముల మోతాదులో తింటే సుమారుగా 101 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 25 గ్రాములు, సహజసిద్ధమైన చక్కెరలు 12.7 గ్రాములు, ఫైబర్ 2.4 గ్రాములు, ప్రోటీన్లు 1.7 గ్రాములు ఉంటాయి. అధిక మొత్తాల్లో విటమిన్లు సి, బి6, పొటాషియం, మెగ్నిషియం, ఐరన్ కూడా ఉంటాయి. ఇక సీతాఫలాలను ఎవరైనా సరే తినవచ్చు. కానీ డయాబెటిస్ ఉన్నవారు అధికంగా తినకూడదు. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటే 50 గ్రాముల మోతాదులో లేదా ఒక పండును తినవచ్చు. షుగర్ నియంత్రణలో లేకపోతే ఈ పండ్లను తినకూడదు. అలాగే బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు కూడా ఈ పండ్లకు దూరంగా ఉంటే మంచిది. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ సీతాఫలాలను తింటుంటే అనేక లాభాలు కలుగుతాయి.

# బతుకు నేర్పిన బతుకమ్మ పాటలు



జానపద గేయ సాహిత్యంలో ఉయ్యాల (బతుకమ్మ) పాటలది ఒక ప్రక్రియ. ఉయ్యాల పాటలకు బతుకమ్మ పాటలు, బొడ్డెమ్మ పాటలు, దసరా పాటలు అనే పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఇవి ప్రత్యేకించి స్త్రీల పాటలే. అయితే, ఇవి జోల పాటలు కావు. ఊయల ఊపులాగా ముందుకెళ్లి మళ్లీ వెనక్కి తిరిగివచ్చి, తిరిగి ముందుకువెళ్తూ ఉంటుంది. అందుకే ఈ గేయ ప్రక్రియకు ఉయ్యాల పాట అని పేరు వచ్చింది. రెండు చేతులా చప్పట్లు చరుస్తూ, ముందుకు వంగుతూ లేస్తూ, గుండ్రంగా తిరుగుతూ ఈ పాటలు పాడుతారు. ప్రతి పాదం చివర 'ఉయ్యాలో' లేక 'వలలో' అనే వూత్, లేక వంత ఉంటూ లయానుగుణంగాపాట సాగుతుంది. గ్రామీణ జానపదుల విశ్వాసాల నుంచి నిష్కల్మష నిర్మల హృదయ క్షేత్రాల నుంచి మొగ్గ తొడిగినవే ఈ జానపద పాటలు. వీటికి మన తెలంగాణ నేలే పుట్టిల్లు. ప్రజా జీవనంలో చైతన్యంలో భాగమైన ఈ ఉయ్యాల పాటలు నేటి అధునిక జీవనశైలి, డిష్ యాంటినా, నెట్, విష సంస్కృతి వలయంలో చిక్కుకొని తమ ఉనికిని కోల్పోతున్నాయి. అయితే, మన ఆచార సాంప్రదాయాలు, మనం చేసుకునే పండుగలు ఈ పాటలకు చిగురు తొడగడం ఆనందదాయకం. తెలంగాణలో బతుకమ్మ పాటలు ప్రత్యేకతను సంతరించుకున్నాయి. 'శ్రీలక్ష్మీదేవియు చందమామా–సృష్టి బ్రతుకమ్మయ్యే చందమామ/ పుట్టినా రీతిచెప్పే చందమామ'–భట్టు నరసింహా కవి చందమామ అనే పాట. బతుకమ్మ పుట్టు పూర్వోత్తరాలను తెలియ జేస్తుంది. ఈ పండుగ ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకూ తెలంగాణ ప్రజలు వైభవంగా జరుపుకొంటారు. వెడల్పయిన పళ్లెం మీద గుమ్మడాకులు పరిచి వాటి మీద గునుగు, తంగేడు, బంతి వంటి రంగు రంగుల పూలు గోపురాకారంగా పేర్చి స్త్రీలు పూజిస్తారు. చప్పట్లు చరుస్తూ చుట్టూ తిరుగుతూ ఈ పాటలు ఆలపిస్తారు. 'శ్రీలక్ష్మీ నీ మహిమలూ గౌరమ్మ.. చిత్రమై తోచునమ్మా%ా%' అంటూ 'తలుపుకు తాళాలు వలలో%ా% యెండి చీలాల వలలో', 'బతుకమ్మ బతుకు ఉయ్యాలో%ా% బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ ఈ పాటలలోని పాదాలు త్రిశ్ర చతురస్ర గతిలో నడుస్తుంటాయి. ఇలాంటివే కాక గౌరిపూజ సందర్భంలో 'రుద్రాక్ష చెట్లల్ల ఆట చిలుకల్లారా, పాట చిలుకల్లారా, కలికి చిలుకల్లార, కొలికి చిలుకల్లారా.. కుందమ్మ గువ్వలు/ నీ నోము నీకిత్తునే గౌరమ్మ– నా నోము ఫలమివ్వవే గౌరమ్మ' అంటూ స్త్రీలు తమ పాటలలో భక్తిని వ్యక్తం చేసేవారు. ఉయ్యాల పాటల్లో అనేక విషయాలతో పాటు సామాజిక జీవన చిత్రణ సైతం ఆయా సందర్భాలలో కనబడుతుంది. వీర కృత్యాల వల్ల, దొమ్మిల వల్ల, నిరంకుశత్వాన్ని ఎదిరించటం వల్ల, సహగమనాధికారాలను నెరవేర్చడం వల్ల ప్రసిద్ధమై, హృదయాలను ఆకర్షించిన సంఘటనలను కథా వస్తువుగా గైకొని గానం చేసిన సందర్భాలు కనిపిస్తాయి. పితృ, మాతృస్వామ్యాల మధ్య చెలరేగిన ద్వేషాన్ని కొన్ని గేయాలు ప్రచ్ఛన్నంగా తెలుపగా, అతి ప్రాచీన మాతృసామ్య వ్యవస్థ ఉత్పత్తి పరిణామ పతనం శివశంఖు కథలోని ఉయ్యాల పాటలో వ్యక్తమవుతుంది. 'తెల్లని గుడ్లాకు ఉయ్యాలో– తెచ్చే రగుతాలు/ ఎర్రనీ గుడ్లకు– ఎత్తేసే కోపాలు/ నిలువునా పానంబు..' అంటూ సాగుతుంది. వారికి జీతభత్యాలు రాజులిచ్చేవారు. 'ఇద్దరక్కచెల్లెండ్లు ఉయ్యాలో/ ఒక్క ఊరికిస్తే ఉయ్యాలో/ ఒక్కడే మా అన్న ఉయ్యాలో/ వచ్చన్నబోడు ఉయ్యాలో' అంటూ సాగే పాట ఆడపిల్లలకు అన్నపై ఉండే ప్రేమతో పాటు నాటి చేతివృత్తులను, నేత పనితనాన్ని తెలియజేస్తుంది. 'బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్/ బిడ్డాలెందరాయె కోల్/ నీ బిడ్డ నీలగౌరు కోల్/ నిచ్చెమల్లే చెట్టేసే కోల్' అంటూ సాగే ఈ పాటలో పెరుగుతున్న చెట్టుకు, ఆడపిల్ల పోలిక చెప్తూ దేవుళ్లందరిని గుర్తుకు చేసుకోవడం గమనిస్తాం. ఉయ్యాల పాటలు నాటి పరిస్థితులకు అద్దం పట్టాయి. బతుకమ్మ పాటలు సాంస్కృతిక చిహ్నంగానే కాకుండా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి అయ్యాయి. బ్రతుకు పాటలుగా జనం గుండెల్లో చిరస్థాయిగా నిలపాలి. రాజకీయ ఎత్తుగడలు ఎలా మారినా, విపత్కరమైన ఏ కాలంలోనూ.. ఈ సాహిత్యాన్ని ప్రాణపదంగా కాపాడుకోవల్సిన అవసరం తెలంగాణ వారసులుగా మనందరిపై ఉన్నది.

# బాధల కేదారంలో మొలకెత్తిన కవిత



**'అత్యనాథు గాంచి, యశ్రూదకము జిమ్ము**
**కరుణ నాగుండె పురుటి గేము**
**మంజులాలంకార మకరందముప్పొంగు**
**కవితకు నా జిహ్వ కల్పతరువు'**

అంటూ ఆధునిక కవిత్వంలో అందమైన కవిత్వానికి తాను కల్పతురువు లాంటి వాడినని జాషువా ప్రకటించుకున్నది అక్షర సత్యం. ఎవరి కవిత్వం వింటే హృదయముప్పొంగిపోతుందో, ఎవరి కవిత్వం వింటే మనస్సు వెన్నలా కరిగిపోతుందో, ఎవరి కవిత్వం వింటే పారవశ్యంతో కనుల నుంచి నీరు జలజరాలి మానవత్వాన్ని తట్టి లేపుతాయో ఆ కవియే అపర వాల్మీకి అమృత హృదయుడు గుఱ్ఱం జాషువా.

**'కులమతాల గీచుకున్న గీతల చొచ్చి**
**పంజారన కట్టుబడను నేను**
**నిఖిల లోకలమెట్లు నిర్ణయించిన, నాకు**
**తరుగులేదు, విశ్వనరుడ నేను.' '**

అంటూ కులమతాలకతీతంగా విశ్వ మానవునిగా మానవతా ప్రబోధంతో కన్నీరు పెట్టించగలిగిన కవి శేఖరుడయినాడు జాషువా. 1895 సెప్టెంబరు 28న జన్మించిన గుఱ్ఱం జాషువా కరుణరసార్ధ్ర కవితకు పట్టం గట్టిన కవివరేణ్యుడు. జాషువా రాసిన ఖండకావ్యాలు ఏడు సంపుటాలు, గబ్బిలము, ఫిరదౌసి, నా కథ ముంతాజ్‌మహల్ మొదలైనవి తెలుగు సాహిత్యపరులందరినీ ఆకర్షించడానికి కారణం వాటిలో ఆవిష్కృతమైన మృదుమధుర మనోహర కవితా సౌందర్యమే. కులమతాలనెడి కర్కశ క్రకచ కరాళదంష్ట్రలు కరకరలాడచున్న కాలంలో జన్మించిన జాషువా నిజ జీవితంలో ఎదురైన అవమానాలు అతనిలో కవితా హృదయాన్ని మేలుకొలిపినవి. జాషువా పడిన ఈ ఆవేదనయే ఆయన కవిత్వానికి బీజం వేసింది. నిజానికి ఆవేదనే కవితకు కన్న తల్లి. జాషువా చిన్ననాడు పడిన కష్టాలు, పరాభవాలు ఆయనను ఆవేదనాగ్నిలో పూటి పాకంవేసి కరుణరసమూర్తిగా తీర్చిదిద్ది కవితలోను కరుణరసాన్ని ప్రవహింపజేసినది. జాషువా ప్రతి ఖండికకు, కావ్యానికి ముక్తాయింపు కరుణరసం. ఏ సామాన్య వస్తువు గ్రహించినా కరుణరసంతో రం గరించి శ్రోత్రుపాఠకుల హృదయాలను కరిగించే అసామాన్యశిల్పం జాషువా కవిత్వం. జాషువా తన కావ్యానికి 'గబ్బిలం' అన్న పేరును ఎంపిక చేసుకోవడంలోనే తనకు సమాజం పట్ల గల తిరస్కార భావాన్ని ప్రతీకాత్మకంగా వెల్లడించినాడు. లోకస్వభావాన్ని ఎండగట్టడంలో జాషువా కవితకున్న శక్తి చాలా గొప్పది. ఉదాహరణకు..

**'నరుని కష్టపెట్టి నారాయణుని గొల్చు**
**ధర్మశీలురన్న ధరణి మీద**
**కాలు మోపగలేక గబ్బిల మొక్కటె**
**చరణయుగళి దివికి సాచి నడచు'**

అంటూ సాగిన వీరి వ్యంగ్య రచనాధోరణిలో సుతిమెత్తని పదజాలంతో సమాజానికి తీవ్రమైన మందలింపును, ఎత్తిపొడుపును మనం ఇక్కడ గమనించవచ్చు. ఇది జాషువా కవిత్వ నైజగుణం. ఒక సామాన్య మానవునికి ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఒక బలమైన టానిక్ వలె నూరిపోయడం జాషువా కవిత్వంలో కనిపిస్తుంది.

**అతడు వేమన! భువనమాయా తమస్సు**
**జీల్చి చెండాడిన బలశాలి! సిద్ధమూర్తి!**
**సకల సామ్రాజ్య భోగపిశాచములను**
**గోచిపాతకు బలియిచ్చికొన్న ఘనుడు!**

అని వర్ణించడంలో భువన మాయా తమస్సు జీల్చి చెండాడిన బలశాలి, సకల సామ్రాజ్య భోగపిశాచములను గోచిపాతకు బలియిచ్చిన ఘనుడు అన్న ప్రయోగాలు కూడా ఆ వ్యక్తి గొప్పతనాన్ని మనసుపై ముద్రవేసినట్లుగా చెప్పడం జాషువా కవిత్వంలోని గొప్పతనమే. సృష్టిలోని ప్రతి ప్రాణికి తల్లి కంటే మధురమైన అనుభూతి మరొకటి లేదు. ఆ వాత్సమల్యామృత రుచులు మనసారా గ్రోలినాడు జాషువా. ఆయన వ్రాసిన 'మాతృప్రేమ' అనే ఖండిక ఆయన హృదయానికి అద్దం లాంటిది. పాల పొదుగు భారంతో మెల్లమెల్లగా నడచివచ్చె ధేనువు వలె కావ్యం విపుల రసభావభరితమై ఉండాలనడంలో తెలుగు కవిత్వం పట్ల జాషువా హృదయంలో ఉన్న పవిత్రమైన భావన కనిపిస్తుంది. స్వచ్ఛమైన ఆయన హృదయ వైశాల్యానికి సామాజిక దర్శనానికి ఆన కవిత్వం ఒక గొప్ప ఉదాహరణగా దర్శనమిస్తుంది మనకు. (వ్యాసకర్త: తెలుగు అకాడమీ పూర్వ సంచాలకులు)

# రొయ్యలను తింటే అసలు ఎలాంటి లాభాలు కలుగుతాయి..? వీటిని ఎంత మోతాదులో తినాలి..?

నాన్ వెజ్ ప్రియులు వివిధ రకాల మాంసాహారాలను తింటుంటారు. వాటిల్లో రొయ్యలు కూడా ఒకటి. రొయ్యిలు మనకు అనేక రకాలుగా లభిస్తాయి. పచ్చి రొయ్యలు చాలా టేస్టీగా ఉంటాయి. అద్భుతమైన ప్రయోజనాలను, పోషకాలను అందిస్తాయి. రొయ్యలను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చాలా మంది ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారు. రొయ్యలు మనకు అనేక లాభాలను అందిస్తాయి. రొయ్యల్లో హై క్వాలిటీ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ప్రోటీన్ల వల్ల కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. ఎంజైమ్‌లు, హార్మోన్లు సరిగ్గా ఉత్పత్తి అవుతాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. రొయ్యల్లో అనేక విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

### థైరాయిడ్ ఉన్నవారికి..

రొయ్యల్లో విటమిన్ బి12 అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయం చేస్తుంది. నాడీ మండల వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. దీని వల్ల నాడీ సంబంధ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా మెడ, భుజాల్లో వచ్చే నొప్పి తగ్గుతుంది. రొయ్యల్లో ఐరన్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది రక్తం వృద్ధి చెందేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ సరఫరా సక్రమంగా జరిగేలా చూస్తుంది. దీంతో నీరసం, అలసట తగ్గుతాయి. రొయ్యల్లో ఉండే జింక్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. దీని వల్ల గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. కణాల నిర్మాణం జరుగుతుంది. రొయ్యల్లో ఉండే అయోడిన్ థైరాయిడ్ ఉన్నవారికి మేలు చేస్తుంది. థైరాయిడ్ సమస్య నుంచి బయట పడేలా చేస్తుంది. శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. థైరాయిడ్ గ్రంథి ఆరోగ్యంగా ఉంటుంది.

### ఎలా తినాలి..?

రొయ్యల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది మినరల్ అయినప్పటికీ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా కూడా పనిచేస్తుంది. ఇది కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. రొయ్యల్లో కొలెస్ట్రాల్ ఉంటుంది. కానీ ఇది చాలా స్వల్ప మోతాదులో ఉంటుంది. అందువల్ల రొయ్యలను తింటే మన శరీరంలోని



కొలెస్ట్రాల్‌పై ఎలాంటి ప్రభావం పడదు. అయితే రొయ్యలను ఉడకబెట్టి లేదా కూర రూపంలో తినాలి. వేపుడు రూపంలో తినకూడదు. అలా తింటే నష్టమే ఎక్కువ జరుగుతుంది. ఇక రొయ్యల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. కనుక శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పనితీరు మెరుగు పడుతుంది. గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

### ఎంత మోతాదులో తినాలి..?

రొయ్యల్లో ఆస్టాజాంతిన్ అనే ఓ ప్రత్యేకమైన యాంటీ ఆక్సిడెంట్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది కూరగాయల్లో లభించే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కన్నా చాలా శక్తివంతమైంది. దీని వల్ల శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గుతాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గుతాయి. దీంతో గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. రొయ్యల్లో క్యాలరీలు చాలా తక్కువగా, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. కనుక వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇక రొయ్యలను 100 గ్రాముల మోతాదులో తింటే మనకు దాదాపుగా 100 క్యాలరీల శక్తి లభిస్తుంది. ప్రోటీన్లు 24 గ్రాములు, కొవ్వులు 2 గ్రాములు, కొలెస్ట్రాల్ 200 మిల్లీగ్రాములు లభిస్తాయి. విటమిన్ బి12తోపాటు సెలీనియం, అయోడిన్, ఫాస్ఫరస్ వంటి పోషకాలను పొందవచ్చు. ఇక రొయ్యలు ఆరోగ్యకరమే అయినప్పటికీ వీటిని మోతాదులోనే తినాల్సి ఉంటుంది. వారానికి సుమారుగా 150 గ్రాముల వరకు రొయ్యలను తినవచ్చు. ఇలా పలు జాగ్రత్తలను పాటిస్తూ వీటిని తింటే అనేక లాభాలను పొందవచ్చు.

# దసరా సెలవులు



మెల్లమెల్లగా కాలేజీ లైఫ్‌కి అలవాటు పడుతుండగానే దసరా సెలవులు వచ్చాయి. కాలేజీలో అందరూ 'దసరా హాలిడేస్.. దసరా హాలిడేస్' అంటుంటే.. 'బతుకమ్మ పండుగ సెలవులను దసరా హాలిడేస్ అంటరేంది?' అనిపించేది నాకు. ఎందుకో దసరా నాకు మగవాళ్ల పండుగే అనిపిస్తుంది. ఊర్లలో అయితే మగవాళ్లు కొత్త బట్టలు కుట్టించుకునే ఏకైక పండుగ దసరానే. రోజువారీ తిండి కోసం రోజూ పని వెతుక్కునే గుడిసెల వాళ్ల ముఖాలు కూడా.. ఈ పండుగ రోజుల్లో కళకళలాడుతూ వెలిగిపోయేవి. అందరి ఇళ్లల్లో ఆడపిల్లలు పుట్టింటికి వచ్చేవారు. ఎవరింట్లోనైనా ఆడపిల్లలు ఇంకా రాకపోతే.. "ఏందన్నా! ఇంకా నీ బిడ్డను తోలుకరాలేదా?" అని పక్కవాళ్లే అడిగేవారు. "వాళ్లింట్ల బగ్గ ఎవుసం పని ఉంటది. మా బిడ్డ లేకుంటె ఎల్లదు. ఇగ పండుగ రేపనంగ ఒస్తది" అనే జవాబు వచ్చేది. అది విన్నప్పుడు 'అయ్యో! ఆడోళ్లకు ఎన్ని పనులు గదా! ఒక్కొక్కళ్లు ఎంత చాకిరి జేస్తరు?' అనిపించేది. మా అమ్మ కూడా అంతే! దసరా రోజు చాలామంది కోసం భోజనాలు, పిండి వంటలు సిద్ధం చేసేది. నాన్నెప్పుడూ వంటింటి పనిలో సహాయం చేయగా చూడలేదు. నాన్నేమిటీ.. నేనూ, అక్కా కూడా ఎప్పుడూ ఏవో ముచ్చట్లు పెట్టుకుంటూ ఉండేవాళ్లం. అమ్మ వంటగదిలోంచి.. "కొంచెం కల్యామాకు తెచ్చియ్యండే, కొంచెం పూదినాకు తీసుక రాండే!" అని అరిచి చెప్పినా వినిపించుకోకుండా ముచ్చట్లలోనే మునిగిపోయేవాళ్లం. ఇక యద్దనపూడి సులోచనారాణి గారి నవల పట్టుకున్నామంటే పరిసరాలే గుర్తుకొచ్చేవి కావు. "ఆ.. సరే సరే" అని మళ్లీ అందులోనే తలదూర్చేవాళ్లం. ఇంతట్లోనే మా నానమ్మ దేవతలా మా సహాయానికి వచ్చేది. "వాండ్లనెందుకు పిలుస్తవే? పాపం ఏందో పుస్తకాలు చదువుకుంటున్నరు గద! నేను తెచ్చిస్త తియ్యి!" అని అమ్మకు చెప్పేది. "ఆ.. వాండ్లు ఏం జదువుతున్నరో నాకెరుక లేదా? ఏదో నవల పట్టుకొని కూచుంటరు. గీ కల్యామాకు తేవడానికి ఎంత సేపు పడ్తది? ఇచ్చి పొయ్యి మళ్ల చదువుకోరాదా?" అనేది అమ్మ. అమ్మ అంత కష్టపడుతుంటే మేమెందుకు సహాయం చేసేవాళ్లం కాదో ఇప్పటికీ అర్థం కాదు నాకు. అయితే అమ్మ బహుశా ఈ ఇంటి పని చేయాలనే ఒత్తిడి మాపైన ఎప్పుడూ తేలేదు. మేము ఇవన్నీ చేయడం వల్ల చదువుకు ఎక్కడ దూరం అవుతామోననే భయం కావచ్చు. అయితే కథలు, నవలలు చదవొద్దని అమ్మ ఎప్పుడూ చెప్పలేదు.

దసరా సెలవులకు ఇంటికి వెళ్లడానికి సిద్ధమయ్యాను. చిన్నాయన వచ్చి నన్ను సికింద్రాబాదు స్టేషన్లో రైలు ఎక్కించారు. కిటికీ పక్కన సీటు చూసుకుని కూర్చున్నానంటే నేను పరిసరాలే మర్చిపోయేదాన్ని. రైలు కదలడానికి ఇంకా బోలెడు టైం ఉండగా.. ఎదురు పట్టాల మీద ఏదో ట్రెయిన్ వచ్చి ఆగింది. అది ఎటునుంచో ఎటో పోయే ట్రెయిన్. సికింద్రాబాదు ఆఖరి మజిలీ కానట్టుంది. 'మా ట్రెయిన్ ఎప్పుడు కదులుతుందా!?' అని నేను చూస్తుంటే.. ఎదుటి ట్రెయిన్‌లో తెరుచుకున్న కిటికీ నుండి ఒకాయన నావైపే చూస్తున్నట్టు అనిపించింది. ఆ చూపులు ఎందుకో మామూలుగా లేవని అనిపించింది నాకు. ఎందుకో.. ఒళ్లంతా గొంగళి పురుగులు పాకినట్టుగా, సూదుల్తో పొడిచినట్టుగా అనిపించింది. అప్పటివరకూ నేను చూసిన మగవాళ్లు ఎవరూ.. నన్ను అలా చూడలేదు. నేను అటువైపు చూడొద్దనుకుంటూనే ఎందుకో చూసాను. వాడు కన్ను కొట్టాడు. ఇంకా చాలా వికృత చేష్టలు చేసాడు. నాకు జుగుప్స కలిగింది. అసహ్యం వేసింది. నేను కూచున్న కిటికీ డోర్‌ను కిందికి లాగాను. ఇంతలో రైలు కదిలింది. చాలాసేపు నన్ను వాడి వెకిలి చూపులే వెంటాడి.. స్థిమితంగా ఉండలేక పోయాను. వెంట తెచ్చుకున్న పుస్తకం చదవడం మొదలుపెట్టాను. రైలు మా ఊరి దగ్గరికి వస్తున్నకొద్దీ ట్రాక్ పక్కన ఆకుపచ్చని మక్కజొన్న, పజ్జొన్న, సజ్జ చేన్లు కంకులు తొడిగి కళ్లను సేదతీర్చాయి. ఆ వాతావరణం చూడగానే మనసు ఎగిరి గంతులు వేసింది. మనం మన ఇంటివాళ్లను ప్రేమించినట్టే సొంత ఊరినీ ప్రేమిస్తాం కదా! స్టేషన్లో రైలు దిగి నా బిస్తర్ మోసుకుంటూ.. పాన్ డబ్బా రాజయ్య షాపు దాకా వెళ్లాను. బిస్తర్‌ను అక్కడ పెట్టి నడుచుకుంటూ ఇంటికి వెళ్లాను. నేను ఏ రోజు వస్తానో తెలియదు గనుక స్టేషన్‌కు మనిషి రాలేదు. ఇంటికి పోయాక నాన్న ఎట్లాగో తెప్పిస్తాడు. మేము పదో తరగతి దాకా ప్రతి బతుకమ్మ, దసరా పండుగలకు బమ్మెర వెళ్లేవాళ్లం. ఆ తరువాత కొంచెం తగ్గుతూ వచ్చింది. ఆ యేడు ఎందుకో అక్క ఫ్రెండు ఇంద్రాణి సెలవుల్లో మా ఇంటికి వచ్చింది. మా కజిన్స్ కూడా అయిదారుగురు వచ్చారు. మా ముచ్చట్ల మధ్య నేను ట్రెన్‌లో చూసిన వ్యక్తి గురించి చెప్పాను. "అయ్యో! మాకు గూడ ఇట్లాటివి జరుగుతయి. మనం కొంచెం జాగ్రత్తగ ఉండాలె. ఎవ్వడు ఎటువంటోడో తెల్వదు గద. మనం శానమందిమి ఉన్నప్పుడు ఒక తీరు ధైర్యంగ ఉంటది. అప్పుడు ఎవడన్న తిక్క వేషాలు ఏస్తే ఎదిరించాలె, దవుడ పలగ్గొట్టాలె. అదే మనం ఒకళ్లమే ఉన్నమనుకో.. కొంచెం తెలివిగ అక్కడుండకుండ తప్పిచ్చుకోవాలె" అని చెప్పారు. నాకీ విషయాలు కొత్త. "మన దరిద్రానికి ఒక్కొక్కసారి సిన్మాకు పోతే ఎవడో హౌలాగాని పక్కన సీటు వచ్చిందనుకో! వాడు మన చెయ్యి మీద చెయ్యి ఏస్తే ఏం జేస్తవు?" అనడిగింది లక్ష్మి. "ఎహె! గట్లెందుకు ఏస్తడు?" అన్నాను నేను. "సరే! చెయ్యేసిండనుకో.. నేనేం జేస్త తెల్సా? నా బ్యాగులోంచి మెల్లగ ఓ గుండు సూది తీసి కుచ్చుత. దెబ్బకు చెయ్యి ఎనుకకు తీసుకుంటడు!" అంది. నేనలాగే వింటున్నాను. "నాక్కూడ ఒకసారి అట్లనే అయింది. నేను సిన్మా చూసుట్ల మునిగి ఉంటె.. నా పక్కకు కూచున్నోడు నా కాలు తొక్కుడు, కాలుకు కాలు ఆనిచ్చుడు జేసిండు. నేను నా చెప్పు కాలు తోటి గట్టిగ తొక్కిన. వాడు గిజగిజలాడుతుంటే.. 'మళ్ల ఇట్లనే సతాయించినవనుకో.. నా చెప్పు తీసి నీ చెంప పలగ్గొడుత!' అని చెప్పిన. దెబ్బకు బంజేసిండు" అన్నది మా సరస్వతక్క. 'అబ్బో! ఇట్ల ఎన్ని చూడాల్నో!' అనుకున్నాను. ఆ సెలవుల్లో అలా ఓ కొత్త పాఠం నేర్చుకున్నాను.

# బంగారం ధరలపై బిగ్ బాంబ్.. త్వరలో రూ.2 లక్షల మార్క్..? షాకింగ్ రీజన్ ఇదే..



బంగారం ధరలపై బాంబ్ పేల్చే వార్త ఒకటి బయటికి వచ్చింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు, ఫెడ్ వడ్డీ రేట్లలో కొత్త విధిస్తే పసిడి ధరలు ఒకేసారి భారీగా పెరిగే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. రూ.2 లక్షల మార్క్‌కు కూడా చేరుకునే అవకాశం లేకపోలేదని అంటున్నారు. బంగారం ధరలపై పెద్ద షాకింగ్ న్యూస్ ఒకటి వెలువడింది. అదేంటంటే.. బంగారం ధరలు రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం భవిష్యత్తులో ఉందంట. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాల మధ్య శాంతికి చర్చలు జరుగుతున్నా.. ఇంకా చల్లబడటం లేదు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్నాయి. దీని ప్రభావంతో గత వారంలో బంగారం ధరలు పెరగ్గా.. ఈ వారంలో కూడా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు. ఇదే కొనసాగితే బంగారం ధరలు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు.

**ఈ ఏడాదిలో రూ.2 లక్షల మార్క్..?**

గత నెలలో గోల్డ్ రూ.1.90 లక్షల మార్క్‌కు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. ఆ తర్వాత దిగుతూ వచ్చాయి. ప్రస్తుతం రూ.1.60 లక్షల వద్ద ఊగిసలాడుతున్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది నెలల్లో గోల్డ్ రేట్లు పెరగొచ్చని విశ్లేషిస్తున్నారు. ఇక ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఇంకా స్పష్టత రాలేదు. వడ్డీ రేట్లను తగ్గిస్తుందా.. లేదా పెంచుతుందా అనేది క్లారిటీ రాలేదు. చాలాకాలంగా దీని గురించి పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొత్త విధించవచ్చనే వార్తలు వస్తున్నాయి. ఇదే జరిగితే బంగారం ధరలు భగ్గుమంటాయి. ఎందుకంటే వడ్డీ తగ్గించడం వల్ల పెట్టుబడులపై వచ్చే ఆదాయం తగ్గుతుంది. దీని వల్ల బంగారంలో పెట్టుబడులు పెడతారు.

**ఈ రెండే కీలకం**

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, వడ్డీ రేట్లలో కొత్త జరిగితే మాత్రం గోల్డ్ రేట్లు రూ.2 లక్షల మార్క్‌కు చేరుకునే అవకాశముందని చెబుతున్నారు. అయితే వీటికి సంబంధించి స్పష్టమైన నిర్ణయాలు వచ్చేంతవరకు ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని అంటున్నారు. దీంతో బంగారం ధరలపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. 2025 నుంచి గోల్డ్, వెండి ధరలు పెరుగుతూ వస్తోన్నాయి. గత నెలలో జీవితకాలపు గరిష్ట స్థాయిని తాకగా.. ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో ఇంకెంత పెరుగుతాయనేది దానిపై పెట్టుబడిదారులు, సామాన్య ప్రజల్లో ఆసక్తి నెలకొంది. మరి నిజంగానే గోల్డ్ రూ.2 లక్షల మార్క్‌కు చేరుకుంటుందా.. లేక తగ్గుతుందా అనేది వేచి చూడాలి.

# పీఎఫ్ రూల్స్‌లో భారీ మార్పులు.. కేంద్రం కీలక నిర్ణయం.. ఇక నుంచి మళ్లీ ఆ పథకం స్టార్ట్



ఈపీఎఫ్‌వో మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈపీఎఫ్‌వో అధిక పెన్షన్ ఆప్షన్ సెలక్ట్ చేసినవారికి శుభవార్త అందించింది. 2014కి ముందు పెన్షన్ కోసం అధిక మొత్తంలో చెల్లించినవారికి ఊరట కలిగించింది. తిరిగి ఈ ఆప్షన్‌కు ప్రవేశపెడుతున్నట్లు తెలిపింది. దీనికి సంబంధించిన వివరాలు.. ఈపీఎఫ్‌వో ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కలిగించింది. ఈపీఎఫ్‌వో పెన్షన్ రూల్స్‌లో తాజాగా భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. గతంలో 2014 వేతన సీలింగ్‌కు ముందు తమ పూర్తి జీతం ఆధారంగా పెన్షన్‌కు నగదు కాంట్రిబ్యూట్ చేసేవారికి ఊరట కలిగించే నిర్ణయం తీసుకున్నారు. అర్హత కలిగిన చందాదారులకు పూర్తి జీతంతో అనుసంధానించిన అధిక పెన్షన్ ఎంపికను పునరుద్ధరించారు. ఇక నుంచి అధిక పెన్షన్ ప్రయోజనాన్ని పొందటం వారు కొనసాగించవచ్చని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది. 2014 సీలింగ్ సవరణ తర్వాత పెన్షన్ లెక్కపై గందరగోళం నెలకొంది. ఈ క్రమంలో ఈపీఎఫ్‌వో ఆ నిబంధనపై ఇప్పుడు పూర్తి స్పష్టత ఇచ్చింది.

**2014 నిబంధనపై క్లారిటీ**

2014లో కేంద్ర ప్రభుత్వం పెన్షన్ నియమాలను సవరించింది. ఈపీఎఫ్ కనీస వేతన పరిమితిని రూ.వెయ్యిగా నిర్ణయించగా.. పెన్షన్ పొందదగిన జీతాన్ని నెలకు రూ.15 వేలకు పరిమితం చేసింది. ఒక ఉద్యోగికి ఎక్కువ బేసిక్ శాలరీ ఉన్నప్పటికీ.. నెలలకు రూ.15 వేలు మాత్రమే పొందేలా నిబంధనలు జారీ చేసింది. దీని వల్ల చాలామంది ఖాతాదారులకు గరిష్ట నెలవారీ పెన్షన్ రూ.7,500కే పరిమితమైంది. అయితే రూ.15 వేలు కంటే అధిక జాతాలు అందుకునేవారు వాస్తవ జీతం ఆధారంగా పెన్షన్ చెల్లించడానికి అనుమతి లేదు. దీని వల్ల అధిక ఆదాయం సంపాదించేవారికి పెన్షన్ సొమ్ము తగ్గుతుంది.

**2014కి ముందు ఎలా ఉండేదంటే..?**

అయితే 2014కి ముందు ఉద్యోగులు తమ వాస్తవ జీతం ఆధారంగా పెన్షన్‌కు అధిక మొత్తంలో చెల్లించవచ్చు. దీని వల్ల చాలామంది అధిక పెన్షన్ చెల్లించేందుకు ముందుకొచ్చారు. అయితే 2014లో చేసిన సవరణల తర్వాత ఆ ఎంపికను నిలిపివేశారు. దీని వల్ల రెండు సంవత్సరాలు అధిక మొత్తంలో చేసే చెల్లింపులు ఆగిపోయాయి. దీంతో పెన్షన్ కోసం అధిక సొమ్ము చెల్లించేవారిలో గందరగోళం నెలకొంది. కానీ ఇప్పుడు మళ్లీ ఆ స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. అంటే 2014కి ముందు అధిక పెన్షన్ ఎంపిక చేసుకునేవారు ఇప్పుడు మళ్లీ అదే విధానాన్ని అనుసరించవచ్చు. కానీ అధిక పెన్షన్ కోసం ఎక్కువ మొత్తంలో చెల్లించాలంటే యజమాని సమ్మతి అవసరమని ఈపీఎఫ్‌వో స్పష్టం చేసింది. యజమాని అంగీకరించకుండా ఉద్యోగులు అధిక మొత్తంలో పెన్షన్ పొందలేరు. అయితే 2014కి ముందు అధిక సహకారాలను ఎంచుకోని ఖాతాదారులకు మాత్రం ప్రస్తుం ఉన్న రూ. 15 వేల కనీస వేతన పరిమితి కొనసాగుతుంది. కాగా 2014కి ముందు అధిక పెన్షన్ ఎంచుకున్నవారికి మాత్రం ఈపీఎఫ్‌వో తాజా నిర్ణయంతో ఊరట కలిగిందని చెప్పవచ్చు.

# దేశంలోనే తొలి హైస్పీడ్ మెట్రో వచ్చేసింది.. మోదీ చేతుల మీదుగా ప్రారంభం.. అబ్బురపరిచే సౌకర్యాలు ఇవే..



ప్రధాని మోదీ యూపీలోని మీరట్‌లో దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో, నమో భారత్ సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోదీ మెట్రోలో ప్రయాణించారు. నమో భారత్ రైలు వల్ల మీరట్-ఢిల్లీ మధ్య గంట ప్రయాణ సమయం తగ్గుతుందని రైల్వే శాఖ చెబుతోంది. భారతదేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రోను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. మీరట్ సౌత్ నుంచి మోడీపురం వరకు ఈ మెట్రో నడుస్తోంది. ఈ హైస్పీడ్ మెట్రో గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దేశంలోని ఇప్పటివరకు ఉన్న మెట్రో సర్వీసుల్లో అత్యంత వేగవంతమైన మెట్రో ఇదేనని చెప్పవచ్చు. వేగవంతమైన ప్రయాణంతో పాటు సమర్థవంతమైన హైస్పీడ్ ఇంటర్‌సిటీ ప్రయాణాన్ని ఇది అందిస్తుంది. 12 స్టేషన్ల మీదుగా 21 కిలోమీటర్ల కారిడార్‌లో ఇది ప్రయాణిస్తుంది. పూర్తిగా ఎయిర్ కండీషన్డ్ కోచ్‌లు మూడు ఉండగా.. ఆకుపచ్చ, నీలం, నారింజ రంగుల్లో తేలికైన స్టెయిన్ లెస్ స్టీల్ డిజైన్లను ఇవి కలిగి ఉంటాయి. సీటీటీవీ, యూఎస్‌బీ పోర్ట్, ఆధునిక రైలు ఆటోమేషన్ వ్యవస్థ, పునరుత్పత్తి బ్రేకింగ్ వంటి ఫీచర్లు ఇది కలిగి ఉంది.

**ఎంతమంది ప్రయాణించవచ్చంటే..?**

ఈ మెట్రో రైళ్లల్లో ఒకేసారి 700 మంది ప్రయాణం చేయవచ్చు. వీటిల్లో 173 సీట్లు అందుబాటులో ఉంటాయి. మహిళలు, వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకమైన రిజర్వ్‌డ్ సీట్లు ఉంటాయి. ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. రవాణా పెరుగుదల, సమర్థవంతమైన పట్టణ ప్రయణంతో పాటు వేగవంతమైన ఇంటర్ సిటీ కదిలికలకు ఈ మెట్రో ఉపయోగపడుతుందని మోదీ తెలిపారు. రోడ్డు రద్దీని తగ్గించడం, వాహన కార్బన్ దయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించడానికి ఇది సహాయపడుతుందని పేర్కొన్నారు.

**నమో భారత్ సేవలు ప్రారంభం**

అటు మెట్రో పాటు నమో భారత్ సేవలను కూడా ప్రధాని మోదీ ఇవాళ ప్రారంభించారు. శతాబ్ది నగర్ నమో భారత్ స్టేషన్‌ను సందర్శించిన మోదీ.. ఇక్కడ మెట్టమొదటి నమో భారత్ ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను ప్రారంభించారు. దాదాపు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. మీరట్-ఢిల్లీ నమో భారత్ రైలు కారిడార్ 82 కిలోమీటర్ల వరకు ఉంటుంది. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణిస్తుంది. సాహిబాబాద్, ఘజియాబాద్, మోడీ నగర్, మీటర్ వంటి ప్రాంతాలను ఢిల్లీలో ఇది కలుపుతుంది. దీని వల్ల ప్రయాణ సమయం గంట పాటు తగ్గుతుంది. ప్రారంభోత్సవం అనంతరం మోదీ మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం నేడు ఒక కొత్త విప్లవం వచ్చింది. ఒకే వేదిక నుండి నమో భారత్ ర్యాపిడ్ రైల్, మెట్రో సర్వీస్ ఒకే రోజున ప్రారంభించబడ్డాయి. వీటిని జాతికి అంకితం చేస్తున్నా. వికసిత్ భారత్ లక్ష్యం వైపు మా ప్రభుత్వం ముందుకెళ్తుంది" అని పేర్కొన్నారు.

# ప్రయాణికులకు రైల్వేశాఖ సూపర్ ఛాన్స్..
# 5 నిమిషాల ముందు కూడా బోర్డింగ్ స్టేషన్ మార్పు.. ఎలా అంటే..?



రైల్వేశాఖ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అవుతోంది. త్వరలోనే ట్రైన్ బయలుదేరడానికి కొద్ది నిమిషాల ముందే బోర్డింగ్ స్టేషన్‌ను మార్చుకునే అవకాశం కల్పించనుంది. ఈ మేరకు త్వరలోనే మార్పులు చేయనుందని తెలుస్తోంది. దీనిపై చర్చలు జరుగుతుండగా.. త్వరలోనే రైల్వే బోర్డు ఆమోదించనుంది. రైల్వే ప్రయాణికులకు భారీ శుభవార్త. ఇక నుంచి రెండో రిజర్వేషన్ ఛార్ట్ ప్రిపేర్ అయ్యేలోపు ప్రయాణికులు తమ బోర్డింగ్ పాయింట్ మార్చుకోవచ్చు. ఈ మేరకు త్వరలోనే రైల్వేశాఖ సిస్టమ్‌లో మార్పులు చేయనుంది. ప్రస్తుతం ఉన్న రూల్స్ ప్రకారం రైలు బయలుదేరడానికి 10 నుంచి 20 గంటలకు ముందు తొలి చార్ట్ ప్రిపర్ అయిన తర్వాత బోర్డింగ్ స్టేషన్ మార్చుకోవడానికి అనుమతి లేదు. తొలి రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అవ్వడానికి ముందు ప్రయాణికులు ఎప్పుడైనా బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకునే అవకాశముంది. అయితే రిజర్వేషన్ టికెట్లకు బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకోవడానికి మరింత గడువు పొడిగించే అంశాన్ని రైల్వేశాఖ వర్గాలు ప్రస్తుతం పరిశీలిస్తున్నాయి.

**ప్రయాణికులకు పెద్ద ఊరట**

ప్రయాణికులకు పెద్ద ఊరట కలిగించే న్యూస్ రైల్వేశాఖ తెలిపింది. ఇక నుంచి రెండో రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అయ్యే వరకు బోర్డింగ్ పాయింట్‌ను మార్చుకునే అవకాశం కల్పించనుంది. త్వరలోనే దీనిని రైల్వేశాఖ అమలు చేయనుంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం షెడ్యూల్ చేయబడిన రైలు బయలుదేరడానికి 10 నుంచి 20 గంటల ముందు మొదటి ఛార్ట్ రూపొందిస్తున్నారు. దీని తర్వాత బోర్డింగ్ స్టేషన్ మార్చుకునే అవకాశం లేదు. ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించేందుకు ఈ గుడుపును పొడిగించాలని రైల్వేశాఖ భావిస్తోంది. ఇక నుంచి రెండో రిజర్వేషన్ చార్ట్ ప్రిపేర్ అవ్వడానికి ముందు వరకు మార్చుకునేందుకు అవకాశం కల్పించనుంది. అంటే రైలు బయలుదేరే 30 నిమిషాల నుంచి 5 నిమిషాల వరకు ప్రయాణికులు తమ బోర్డింగ్ స్టేషన్‌ను సవరించుకోవచ్చన్నమాట. కొత్త ప్రతిపాదనతో ముందుకు సాగడానికి సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి వీలైనంత త్వరగా నివేదికను సమర్పించాలని సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్‌ను రైల్వేశాఖ ఆదేశించింది. జ=×ూ నివేదిక వచ్చిన తర్వాత తుది నిర్ణయం తీసుకోబడుతుంది. ఆమోదం పొందితే చివరి నిమిషంలో ప్రయాణంలో మార్పులు చేసుకునే ప్రయాణీకులకు ఈ చర్య గణనీయమైన ఉపశమనం కలిగిస్తుందని భావిస్తున్నారు. ఇది అనవసరమైన రద్దులను తగ్గించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా ప్రయాణికులకు మరింత సౌకర్యాన్ని అందిస్తుంది.

ప్రయోజనాలు ఏంటంటే..?

చివరి నిమిషంలో ప్లాన్‌లో మార్పులు జరిగినప్పుడు ప్రయాణికకులకు సౌలభ్యంగా ఉంటుంది -టికెట్లను రద్దు చేసుకోవాల్సిన అవసరం తగ్గుతుంది మరింత ప్రయాణ సౌలభ్యం లభిస్తుంది -ప్రస్తుతం ఈ నిర్ణయం సమీక్ష దశలో ఉండగా.. సాధ్యసాధ్యాలను పరిశీలించాల్సిందిగా సీఆర్ఐఎస్‌కి సూచించింది -సీఆర్ఐఎస్ నుంచి నివేదిక వచ్చిన అనంతరం రైల్వే బోర్డు తుది నిర్ణయం తీసుకోనుంది -అనంతరం కొత్త వ్యవస్థ అమల్లోకి రానుంది

# పైసా రిస్క్ లేదు.. ప్రాఫిట్ మాత్రమే.. నెలకు రూ.17 వేల ఆదాయం ఇచ్చే సూపర్ స్కీమ్ గురించి తెలుసా..?




జీవితాంతం కష్టపడి సంపాదించిన సొమ్మును ఎక్కడ దాచుకోవాలి? రిటైర్మెంట్ తర్వాత ఎవరిపైనా ఆధారపడకుండా గౌరవంగా బ్రతకడం ఎలా? ఈ ప్రశ్నలకు సమాధానమే ప్రభుత్వ గ్యారెంటీతో కూడిన సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్. ఈ పోస్టాఫీసు పథకంలో మీరు ఒక్కసారి పెట్టుబడి పెడితే.. నెలకు రూ.17,000 వరకు స్థిరమైన ఆదాయం పొందవచ్చు. ఉద్యోగం చేసేటప్పుడు ఎంత సంపాదించామన్నది ఎంత ముఖ్యమో.. పదవీ విరమణ తర్వాత ఆ డబ్బును ఎలా పెట్టుబడి పెట్టామన్నది కూడా అంతే ముఖ్యం. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక నకిలీ పథకాలు ఇన్వెస్టర్లను ఊరిస్తుండటంతో సామాన్యులు తమ కష్టార్జితాన్ని ఎక్కడ దాచుకోవాలో తెలియక సందిగ్ధంలో పడుతున్నారు. ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యంత సురక్షితమైన, లాభదాయకమైన పథకమే సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీమ్. ఈ పథకం ద్వారా నెలకు వేలల్లో వడ్డీని ఎలా పొందాలో ఇప్పుడు వివరంగా చూద్దాం..

**ఆకర్షణీయమైన వడ్డీ రేటు**

ప్రస్తుతం పోస్టాఫీసు ద్వారా అందుబాటులో ఉన్న ఈ పథకంపై ప్రభుత్వం 8.2 శాతం వడ్డీని అందిస్తోంది. ఇతర ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఇది మెరుగైన లాభాలను ఇస్తోంది. ముఖ్యంగా వయసు పైబడిన వారు రిస్క్ లేకుండా స్థిరమైన ఆదాయం పొందడానికి ఇది ఒక గొప్ప అవకాశం.

నెలకు రూ.17,000 ఆదాయం ఎలా సాధ్యం?

ఈ పథకంలో గరిష్టంగా ఒక వ్యక్తి రూ.30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఒకవేళ మీరు రూ.25 లక్షలను ఈ పథకంలో డిపాజిట్ చేస్తే..8.2శాతం ప్రకారం సంవత్సరానికి రూ.2,05,000 వడ్డీ లభిస్తుంది. దీనిని నెలవారీగా లెక్కిస్తే.. మీకు సుమారు రూ.17,000 పైగా వడ్డీ రూపంలో ఆదాయం అందుతుంది.

**ఐదేళ్లలో భారీ మొత్తం..**

SCSS పథకం కాలపరిమితి 5 సంవత్సరాలు. మీరు రూ.25 లక్షలు పెట్టుబడి పెడితే ఐదేళ్ల తర్వాత మీకు లభించే మొత్తం ఇలా ఉంటుంది..

**మొత్తం వడ్డీ: రూ.10,25,000**

మెచ్యూరిటీ తర్వాత: అసలు ం వడ్డీ కలిపి రూ.35,25,000 మీ సొంతమవుతుంది.

**పథకం ముఖ్య ఉద్దేశ్యం**

పదవీ విరమణ చేసిన వ్యక్తులు ఆర్థికంగా ఎవరిపైనా ఆధారపడకుండా, గౌరవప్రదమైన జీవనాన్ని గడపడానికి ఈ పథకం తీసుకొచ్చారు. ఇందులో వడ్డీని త్రైమాసికానికి ఒకసారి క్లెయిమ్ చేసుకునే సౌకర్యం కూడా ఉంది.

# తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో నామినీ లేకపోతే మరణం తర్వాత పిల్లలు డబ్బులను క్లెయిమ్ చేసుకోవడం ఎలా?




పొదుపు, స్థిర డిపాజిట్లు కాకుండా చాలా మందికి అనేక పాలసీలు, మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ ఖాతాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు దీని గురించి తెలియకపోవడం కూడా జరుగుతుంది. దీని కారణంగా డబ్బు సంవత్సరాల తరబడి బ్యాంకులో ఉంటుంది.. అకస్మాత్తుగా ఒకరి తండ్రి లేదా తల్లి చనిపోయిన తర్వాత అకౌంట్లో ఉన్న మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవడం లేదా ఏవైనా డబ్బులను క్లెయిమ్ చేసుకోవడానికి వారి పిల్లలు గానీ, ఇతర కుటుంబ సభ్యులు గానీ బ్యాంకుకు వెళ్లితే ఖాతాలో నామినీ లేరని తెలిస్తే అప్పుడు ఒక్కసారిగా షాక్‌కు గురికావచ్చు. ఇలాంటి సంఘటనలు చాలా మందికి జరుగుతాయి. ఇంత క్లిష్ట సమయాల్లో ఖాతా నుండి డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలి? సాధారణంగా భర్త డిపాజిట్లపై నామినీ పేరు భార్య పేరు ఉంటుంది. అలాగే భార్య డిపాజిట్లపై నామినీ పేరు భర్త పేరు ఉంటుంది. కొన్ని అకౌంట్లకు అసలు నామినీ పేరే ఉండదు. అప్పుడు జీవించి ఉన్న పిల్లలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. భార్య భర్తలు చనిపోయిన సందర్భంలో ఇలాంటి ఇబ్బందులు పిల్లలకు రావచ్చు. అటువంటి సందర్భంలో అవసరమైన మొదటి పత్రం మరణ ధృవీకరణ పత్రం. దీనితో పాటు మీకు ఖాతా వివరాలు, సంబంధ రుజువు అంటే మీరు చట్టపరమైన వారసుడు అని ధృవీకరించే ధృవీకరణ పత్రం కూడా అవసరం. దీని కోసం కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రం లేదా వారసుడి ధృవీకరణ పత్రాన్ని కూడా సమర్పించవచ్చు. ఈ పత్రాల ఆధారంగా మీరు అర్హత కలిగిన వారసుడని బ్యాంకు నిర్ణయిస్తుంది. తండ్రి లేదా తల్లి బ్యాంకు ఖాతాలో నామినీ లేకపోతే బ్యాంకు శాఖను సంప్రదించి మరణం గురించి తెలియజేయండి. బ్యాంకు ఇప్పుడు మీకు క్లెయిమ్ ఫారమ్ ఇస్తుంది. మీరు అవసరమైన పత్రాలతో పాటు ఈ ఫారమ్‌ను సమర్పించాలి. అవసరమైతే బ్యాంకు అఫిడవిట్ లేదా అఫిడవిట్‌ను కూడా అడగవచ్చు. ఈ సందర్భంలో దరఖాస్తుదారునికి తోబుట్టువులు ఉంటే వారికి సమాచారం ఇవ్వాలి. లేకుంటే తరువాత చట్టపరమైన సమస్యలు తలెత్తవచ్చు. అటువంటి సందర్భాలలో (నామినీ లేకుండా), బ్యాంక్ సాధారణంగా వారసత్వ ధృవీకరణ పత్రం లేదా వారసత్వ ధృవీకరణ పత్రాన్ని అడుగుతుంది. ఈ ధృవీకరణ పత్రాన్ని సివిల్ కోర్టు నుండి సమర్పించవచ్చు. ఈ ధృవీకరణ పత్రంతో బ్యాంకుకు సంబంధించిన అన్ని పనులు సులభంగా చేయవచ్చు. బహుళ వారసులు ఉంటే వారందరూ కలిసి దరఖాస్తు చేసుకోవాలి. లేదా వారిలో ఒకరికి డబ్బును క్లెయిమ్ చేసుకునే హక్కు ఇవ్వాలి. అలాంటి సందర్భంలో బ్యాంకు ఇతర వారసుల నుండి అంటే ఇతర తోబుట్టువుల నుండి సమ్మతి లేఖ లేదా అభ్యంతర ధృవీకరణ పత్రాన్ని అడుగుతుంది. పొదుపు, స్థిర డిపాజిట్లు కాకుండా చాలా మందికి అనేక పాలసీలు, మ్యూచువల్ ఫండ్లు, పెన్షన్ ఖాతాలు ఉన్నాయి. కుటుంబ సభ్యులకు దీని గురించి తెలియకపోవడం కూడా జరుగుతుంది. దీని కారణంగా డబ్బు సంవత్సరాల తరబడి బ్యాంకులో ఉంటుంది. అలాంటి సందర్భాలలో ఈ పత్రాలను ఉపయోగించి డబ్బు ఉపసంహరణకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

# 7 రోజుల్లో రూ.1500 కోట్ల లాభం.. పతంజలి షేర్ల జోరుతో ఇన్వెస్టర్ల పంట పండినట్లే..





స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది.. త్రైమాసిక ఫలితాలు వెల్లడైనప్పటి నుండి ఈ కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. కేవలం ఏడు రోజుల్లోనే కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా రూ.1,500 కోట్లు పెరగడం గమనార్హం. లాభాల్లో 60 శాతం వృద్ధిని నమోదు చేస్తూ మార్కెట్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. యోగా గురు రామ్‌దేవ్ బాబా నేతృత్వంలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో సునామీ సృష్టిస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసిక ఫలితాల ప్రకటన తర్వాత, ఈ కంపెనీ షేర్లు రాకెట్లా దూసుకుపోతున్నాయి. కేవలం ఏడు ట్రేడింగ్ సెషన్లలోనే పెట్టుబడిదారుల సంపద సుమారు రూ.1,500 కోట్లు పెరగడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 11న త్రైమాసిక ఫలితాలు వెల్లడైనప్పటి నుండి పతంజలి షేర్లలో కొనుగోళ్ల జోరు కనిపిస్తోంది. ఫిబ్రవరి 11న రూ.522 వద్ద ముగిసిన షేర్ ధర, ఫిబ్రవరి 20 నాటికి రూ.535.55కు చేరుకుంది. కేవలం వారం రోజుల్లోనే 2.59శాతం మేర వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.56,789 కోట్ల నుండి రూ.58,263 కోట్లకు పెరిగింది. అంటే పెట్టుబడిదారులకు రూ.1,474 కోట్ల నికర లాభం చేకూరింది. వంట నూనెల రంగంలో అగ్రగామిగా ఉన్న పతంజలి ఫుడ్స్.. ఈసారి ఊహించని రీతిలో లాభాలను ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.370.88 కోట్లుగా ఉన్న లాభం.. ఇప్పుడు ఏకంగా 60శాతం పెరిగి రూ.593.44 కోట్లకు చేరింది. కంపెనీ ఆదాయం కూడా రూ.9,020 కోట్ల నుండి రూ.10,541.12 కోట్లకు పెరిగింది.

**ఫలితాల వెనుక అసలు కారణాలు**

పతంజలి ఫుడ్స్ కేవలం వంట నూనెలకే పరిమితం కాకుండా ఖీవీజ+ విభాగంలో దూసుకుపోవడం ఈ విజయానికి ప్రధాన కారణం. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా బ్రాండెడ్ నూనెల విక్రయాలు 9 శాతం వృద్ధిని నమోదు చేశాయి. బిస్కెట్లు, నెయ్యి, పర్సనల్ కేర్ ఉత్పత్తుల అమ్మకాలు ఏకంగా 39శాతం పెరగడం గమనార్హం. పామాయిల్, సోయాబీన్ ఆయిల్ దిగుమతి ధరలు తగ్గడం కూడా కంపెనీ లాభాల మార్జిన్ పెరగడానికి దోహదపడింది.

# మళ్లీ కలిశారు... మరి హీరో ఎవరు?

సినీ ప్రయాణం ఆరంభమైన తొలి రోజుల్లో అగ్ర కథానాయకులు రజనీకాంత్ – కమల్‌హాసన్ కలిసి పదుల సంఖ్యలో సినిమాలు చేశారు. పలు భాషల్లో ఆ సినిమాలు విడుదలై విజయాల్ని అందుకున్నాయి. అగ్ర కథానాయకులు అయ్యాక వీరి కలయికలో సినిమాలు రాలేదు. ఈ ఇద్దరూ కలిసి నటించనున్న సినిమా కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నారు అభిమానులు. 47 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ ఇద్దరి కలయికలో సినిమా రూపొందుతోంది. కమల్‌హాసన్ వర్సెస్ రజనీకాంత్ అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ నిర్మిస్తోంది. శనివారం ఈ సినిమాకు సంబంధించిన ప్రత్యేకమైన వీడియోను విడుదల చేసింది చిత్రబృందం. హీరో ఎవరు? అనే ప్రశ్నతో ముగిసే ఆ వీడియోలో కమల్‌హాసన్, రజనీకాంత్‌తోపాటు దర్శకుడు నెల్సన్, సంగీత దర్శకుడు అనిరుధ్ కనిపించారు. "భారతీయ సినిమాకి ఇవి చారిత్రక క్షణాలు. ఇద్దరు దిగ్గజ కథానాయకుల కలయికలో సినిమాని నిర్మిస్తుండడం గర్వంగా, గౌరవంగా ఉంది. ఈ సినిమాని ఎంతో బాధ్యతగా తీసుకుని రూపొందిస్తున్నాం. ప్రేక్షకులకు ఓ గొప్ప అనుభూతిని పంచుతామ"ని నిర్మాణ వర్గాలు చెప్పాయి. నెల్సన్ గతంలో రజనీకాంత్‌తో 'జైలర్' తీసి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.



ప్రస్తుతం 'జైలర్ 2' చేస్తున్నారు. ఆ వెంటనే కమల్ – రజనీకాంత్ కలయికలో సినిమాని రూపొందిస్తుండడం విశేషం.

## ట్రైలర్‌తో ధురంధర్ 2 యాక్షన్ ట్రీట్?



గతేడాది బాక్సాఫీసు వద్ద వసూళ్ల మోత మోగించిన 'ధురంధర్' సీక్వెల్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు సినీప్రియులు. ఇప్పుడు వారందరికీ ట్రైలర్‌తో మరోసారి యాక్షన్ హంగామాని రుచి చూపించడానికి సన్నాహాలు చేస్తోందట చిత్రబృందం. బాలీవుడ్ కథానాయకుడు రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమే 'ధురంధర్ 2'. ఆదిత్య ధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర ట్రైలర్‌ను మార్చి మొదటి వారంలో విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. "ధురంధర్ 2'.. ప్రతి సన్నివేశంలోనూ మొదటి భాగాన్ని మించేలా ఉంటుంది. ఇప్పుడు రాబోయే ట్రైలర్ యాక్షన్ ట్రీట్‌లా ఉంటుంది అభిమానులకు. యాక్షన్ నుంచి భావోద్వేగాల వరకూ.. ప్రతిదీ మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుంద"ని రణ్‌వీర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. జియో స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ సీక్వెల్ మార్చి 19న థియేటర్లలోకి రానుంది.

# బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు!

హాలీవుడ్, బాలీవుడ్.. ఈ రెండు పరిశ్రమలలో పనిచేయడం తనకెంతో సంతోషమని అంటోంది అందాల తార ప్రియాంక చోప్రా. త్వరలో 'వారణాసి' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది భామ. మరోవైపు హాలీవుడ్ చిత్రాలతోనూ బిజీగానే గడుపుతోంది. ఇందులో భాగంగానే ఆమె నటించిన 'ది బ్లఫ్' ఈ నెల 25న రాబోతుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక హాలీవుడ్‌కి వెళ్లడం గురించి తన మనసులోని మాటల్ని బయట పెట్టింది. "నేను బాలీవుడ్‌ని వదిలి వెళ్లాలని ఎప్పుడూ అనుకోలేదు. హిందీ చిత్రాలలో పనిచేస్తున్నప్పుడు కొన్ని కారణాల వల్ల నాకు పరిమితమైన అవకాశాలు వచ్చాయనే భావన కలిగింది. ఒక నటిగా నాకు ఉత్సాహాన్నిచ్చే ప్రాజెక్టులను వెతకడంలో చాలా ఒత్తిడికి గురయ్యాను. ఇలాంటి పరిస్థితుల్లో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టాను. నాకు భారతీయ సినిమాలంటే చాలా ఇష్టం. మళ్లీ ఇక్కడ 'వారణాసి' చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. హాలీవుడ్, బాలీవుడ్ ఈ రెండింటిలో ఒకదాన్నే ఎంచుకోమంటే... దానికి అస్సలు ఇష్టపడను. ఈ రెండు పరిశ్రమల సంస్కృతులు ఎలా భిన్నంగా ఉంటాయో.. పని చేయడం కూడా అలాగే విభిన్నంగా ఉంటుంది. ఇలా ఒకే సమయంలో రెండు చోట్లా పనిచేయడం ఓ సరదా అనుభవం" అని చెప్పుకొచ్చింది ప్రియాంక.





# అసౌకర్యంగా అనిపించేది: మరోసారి సౌత్ ఇండస్ట్రీపై తాప్సీ కామెంట్స్

నటి తాప్సీ దక్షిణాది చిత్ర పరిశ్రమపై మరోసారి కామెంట్స్ చేశారు. తన కొత్త సినిమా 'అస్సీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సౌత్ ఇండస్ట్రీలో తాను ఇబ్బంది పడినట్లు తెలిపారు. గ్లామర్ సన్నివేశాలు, పాటలకు సంబంధించి.. మరింత ఆకర్షణీయంగా కనిపించాలనే ఉద్దేశంతో ప్యాడెడ్ బ్రా ధరించాలని సౌత్ ఫిల్మ్‌మేకర్స్ తనపై ఒత్తిడి తెచ్చేవారని ఆరోపించారు. సినిమా సెట్స్‌లో వందలాది మంది ముందు ఇలాంటివి చెప్పడం అసౌకర్యంగా అనిపించేదన్నారు. దక్షిణాది, భోజ్‌పురి సినీ పరిశ్రమల్లో హీరోయిన్ల నాభిపై ఎక్కువగా దృష్టి పెడతారని వ్యాఖ్యానించారు. తాప్సీ కామెంట్లపై నెట్టింట చర్చ జరుగుతోంది.

**ఎవరితోనూ గొడవపడలేదు..**

కంగనా రనౌత్- తాప్సీకి మధ్య విభేదాలు తలెత్తాయంటూ గతంలో వార్తలొచ్చాయి. దీనిపై స్పందిస్తూ "ఇద్దరు వ్యక్తులు గొడవ పడితేనే ఫైట్ అంటుంటాం. కానీ, నేను ఎప్పుడూ ఎవరితోనూ గొడవపడలేదు. ఆమెకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆమె సోదరి నన్ను 'చీప్ కాపీ' అని వ్యాఖ్యానించింది. ఒకవేళ కంగనా గొప్ప నటి అయితే.. చీప్ కాపీ అని పిలిపించుకోవడంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు" అని తనదైన శైలిలో సమాధానమిచ్చారు.

ప్రస్తుతం బాలీవుడ్‌కి పరిమితమైన తాప్సీ.. దక్షిణాది చిత్ర పరిశ్రమపై గతంలో పలుమార్లు కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. సౌత్‌లో నటించడం వల్ల తనకు తగిన గుర్తింపు రాలేదన్నారు. ఇక్కడ స్టార్ హీరోయిన్‌గా కొనసాగినప్పటికీ సంతృప్తి అనిపించిన క్యారెక్టర్స్ లభించలేదన్నారు. తెలుగు మూవీ 'ఝుమ్మంది నాదం'తో ఆమె హీరోయిన్‌గా పరిచయమయ్యారు. టాలీవుడ్‌లో ఆమె చివరి సినిమా 2022లో వచ్చిన 'మిషన్ ఇంపాజిబుల్'.



# ఒకేసారి నాలుగు చిత్రాలతో విక్రమ్

పాత్రలతో ప్రయోగాలు చేసే కథానాయకుల్లో ముందు వరుసలో ఉంటారు హీరో విక్రమ్. ఈ మధ్య కాలంలో 'తంగలాన్', 'వీర ధీర శూర్' లాంటి వైవిధ్యమైన సినిమాలతో అలరించినా.. ఏదీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని సాధించలేకపోయింది. కానీ ఈ ఏడాది అదిరిపోయే కథలతో రావడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారాయన. తాజాగా విక్రమ్.. ఒకేసారి నాలుగు చిత్రాల్ని ప్రకటించి సినీప్రియుల్ని ఆశ్చర్యపరిచారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరాల్ని పూర్తిగా వెల్లడించనప్పటికీ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయం గురించి ఓ పోస్ట్ పెట్టారాయన. "కొన్నిసార్లు నిశ్శబ్దం కూడా ఒకలాంటి ప్రిపరేషన్ లాంటిదే. ఈ సంవత్సరం నన్ను కదిలించే కథల కోసం ఎదురుచూస్తూ గడిపాను. నేను ఎంతో ఆరాధించే దర్శకులతో విభిన్నమైన నాలుగు చిత్రాలతో రాబోతున్నాను. ఈ ప్రయాణాలను మీతో పంచుకోవడానికి వేచి ఉండలేన"ని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. మరి ఆ 4 సినిమాల కథలు, దర్శకుల వివరాలు తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed